మన క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...








Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 | సంచిక 157 | బుధవారం 07-05-2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-


# రేవంత్ రెడ్డి అర్హతలేని వాడని నిరూపించుకున్నాడు

- ఉద్యమ విరోధి సీఎం: ఉద్యోగులపై వ్యాఖ్యలతో రేవంత్ ముసుగు తొలగినట్టే
- దొంగ కాబట్టే అప్పు రావడం లేదు - రేవంత్‌పై ఆస్తుల ఆరోపణలు, ఘాటు సెటైర్లు
- కాంగ్రెస్ హామీలు తీరలేదు - ఉద్యోగులను తప్పులవారిగా చూపుతున్నారు
- తెలంగాణను శపిస్తే సహించం-కాంగ్రెస్ పాలనపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన కేటీఆర్




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగులపై చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడిన కేటీఆర్, "ఇంతవరకూ వ్యక్తిగత విమర్శలు తట్టుకున్నాం, కానీ ఉద్యమంలో కీలకంగా పాల్గొన్న ఉద్యోగ సంఘాల నేతలపై సీఎం చేసిన వ్యాఖ్యలు మేము సహించలేము," అని అన్నారు.

**ఉద్యోగుల త్యాగాల్ని అవమానించిన సీఎం**

"తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎన్నో కుటుంబాలు త్యాగాలు చేశాయి. ఆ త్యాగాల ప్రతిఫలంగా ఏర్పడిన రాష్ట్రాన్ని దివాలా మాట్లాడే నేత చేతిలో పెట్టడం దురదృష్టం," అని పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగులకు 73 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చారని గుర్తుచేశారు.

**"తెలంగాణను శపిస్తే సహించం" – కాంగ్రెస్‌పై విమర్శలు**

కేటీఆర్ ఆరోపించినట్లు, కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో స్పష్టంగా పేర్కొన్న హామీలను విస్మరించడం ద్వారా ఉద్యోగులను ప్రజల ముందు తప్పులుగా చూపే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. "అందాల పోటీలకు రూ.200 కోట్లు ఉన్నా, ఉద్యోగుల కోసం మాత్రం నిధుల్లేవా?" అని ప్రశ్నించారు. "కాంగ్రెస్ నేతలు రాష్ట్రానికి శాపంగా మారుతున్నారు. ముఖ్యమంత్రి తన స్వంత రాష్ట్రాన్ని శపించడం స్వతంత్ర భారతదేశ చరిత్రలో సార్వత్రికంగా దురదృష్టకరం," అని వ్యాఖ్యానించారు.

**"దొంగ కాబట్టే అప్పు పుట్టడం లేదు" – తీవ్రమైన ఆరోపణలు**

సీఎం రేవంత్ రెడ్డి గతంలో ముద్రలతో కూడిన కేసుల్లో పేరొచ్చినవారని గుర్తుచేసిన కేటీఆర్, "అందుకే రుణాలు రావట్లేదు" అని సెటైర్ వేశారు. "రాష్ట్రాన్ని పరిపాలించలేక చేతులెత్తేశారంటే, పదవిని వదిలిపెట్టాలి," అని డిమాండ్ చేశారు.

**సీఎం ఆస్తులపై ఆరోపణలు**

రేవంత్ రెడ్డి కుటుంబ ఆస్తులపై కూడా తీవ్ర వ్యాఖ్యలు చేసిన కేటీఆర్, "రాష్ట్రం దివాలా తింటే, సీఎం కుటుంబ సంపద ఎలా పెరుగుతోంది?" అని ప్రశ్నించారు. సీఎం అన్నయ్య వ్యవహారాలు, అల్లుడు, ఇతర కుటుంబ సభ్యులపై అప్పుల మాఫీ వంటి ఆరోపణలు చేశారు.

**విధానాలలో స్థిరత్వం గల్లంతైందన్న విమర్శ**

బీఆర్ఎస్ హయాంలో రైతు బంధు, విద్యుత్ సరఫరా వంటి పథకాల ద్వారా రాష్ట్రం స్థిరత సాధించిందని, ప్రస్తుతం అన్ని రంగాల్లో గందరగోళం నెలకొన్నదని విమర్శించారు. "రైతులు, ఉద్యోగులు, విద్యార్థుల కోణంలో హామీలు తీరకపోవడం, రియల్ ఎస్టేట్ సంక్షోభం, ట్యాక్స్ ఆదాయం తగ్గుదల ు ఇవన్నీ కాంగ్రెస్ పాలన వైఫల్యానికి నిదర్శనాలు," అన్నారు.

## తెలంగాణను పేద రాష్ట్రంగా చూపడం తగదు - ఎంపీ ఈటల




తెలంగాణ రాష్ట్రం ఎప్పుడూ పేద రాష్ట్రంగా ఉండలేదని, అభివృద్ధిలో ముందుండే ప్రాంతంగా చరిత్ర కలిగి ఉందని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. మంగళవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

"తెలంగాణలో స్వాతంత్ర్యానికి ముందే రైలు, విద్యుత్, టెలిఫోన్ వంటివి అందుబాటులో ఉండేవి. రాష్ట్రంలో ఎన్నో చెరువులు ఉండే ప్రాంతంగా కూడా తెలంగాణ ప్రసిద్ధి చెందింది," అని ఈటల గుర్తు చేశారు.

## పాక్‌కు షాకిచ్చిన భారత్..

### వరద ముంపులో పాకిస్తాన్ నగరాలు




పహల్గామ్ పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి లో 26 మంది, చాలామంది టూరిస్టులు మరణించిన సంగతి తెలిసిందే. ఈ దాడి వెనక పాకిస్తాన్ ఉందని భారత్ ఆరోపిస్తోంది. దీనికి ప్రతీకారంగా భారత్ ఇండస్ వాటర్ ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ ఒప్పందం ప్రకారం, చీనాబ్, ఇండస్, జీలం నదుల నీటిని పాకిస్తాన్‌కి వదలాలి. కానీ, ఒప్పందం నిలిపివేయడంతో.. భారత్ ఈ డ్యామ్‌ల గేట్లను మూసి, ఆ తర్వాత ఒక్కసారిగా తెరిచి నీటిని విడిచిపెట్టింది. డ్యామ్‌ల గేట్లు తెరవడంతో చీనాబ్ నదిలో నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగింది. సియాల్‌కోట్ , పంజాబ్ ప్రావిన్స్ ప్రాంతాల్లోని ఇతర పట్టణాల్లో వరద ముప్పు ఏర్పడింది.

## ప్రతి రూపాయికి లెక్క చెప్పాం - మంత్రి పొంగులేటి




సూర్యాపేట జిల్లా పాలేరు గ్రామంలో రూ.15 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సూర్యాపేట-అశ్వారావుపేట జాతీయ రహదారి అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ఖజానా ఖర్చుపై అసెంబ్లీలో పూర్తి వివరాలు ప్రజల ముందు ఉంచినట్టు తెలిపారు.




## రేవంత్ కు ఒక్కక్షణం కూడా సీఎం పదవిలో ఉండే అర్హత లేదు - జగదీష్ రెడ్డి

- వెంటనే రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- మొదటి నుండి బీఆర్ఎస్ చెప్తున్న మాటలు నేడు నిజమయ్యాయి : జగదీష్ రెడ్డి

## నేడు హైదరాబాద్, వైజాగ్ లో మాక్ డ్రిల్స్.. కేంద్రం కీలక ఆదేశాలు




పహెల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్–పాకిస్తాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అత్యవసర సమయాల్లో ఎలా స్పందించాలనే దానిపై పౌరులను సమాయత్తం చేసేందుకు రేపు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఇవాళ యుద్ధ సన్నద్ధతపై కేంద్ర హెూంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు సివిల్ డిఫెన్స్, ఎన్డీఆర్ఎఫ్ డీజీలు, ఎన్డీఎంఏ అధికారులు హాజరయ్యారు. సీఎస్‌లతో గోవింద్ మోహన్ వీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు. రేపటి మాక్ డ్రిల్స్‌పై రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు దిశానిర్దేశం చేశారు.

## గాలి జనార్ధన్ రెడ్డికి ఏడేళ్ల జైలు శిక్ష..




దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఓబుళాపురం మైనింగ్ కేసులో సీబీఐ కోర్టు 14 ఏళ్ల విచారణ తర్వాత తుది తీర్పు వెల్లడించింది. ఈ కేసులో ఐదుగురిని దోషులుగా, మరో ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది. అయితే, గాలి జనార్దన్‌రెడ్డి, బీవీ శ్రీనివాస్ రెడ్డి, గాలి పీఏ మెఫజ్ అలీఖాన్, గనుల శాఖ అప్పటి డైరెక్టర్‌గా ఉన్న వీడీ రాజగోపాల్‌ను కూడా దోషులుగా తేల్చింది. కాగా, వీరందరికి ఏడేళ్ల జైలు శిక్షను ఖరారు చేసింది న్యాయస్థానం.

## 40 మంది ఆర్టీసీ కార్మికుల ఉసురు తీసింది మీరు కాదా?




- గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది
- అప్పు.. తెలంగాణ భవిష్యత్తుకు ముప్పుగా దాపురించింది
- మీ నిర్వాకం వల్ల నెలకు 6 వేల కోట్ల అప్పులు చెల్లిస్తున్నాం
- సత్తా ఉన్న నాయకుడు కేసీఆర్ అయితే.. ఎక్కడికి వెళ్లారు?
- సత్తా ఉంటే అసెంబ్లీకి వచ్చి సత్తా నిరూపించుకోవాలి
- బీఆర్ఎస్ నాయకులపై మంత్రి సీతక్క ఫైర్



## ఆర్టీసీ కార్మికుల సమ్మె వాయిదా

నేటి నుంచి జరగాల్సిన తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మె వాయిదా పడింది. ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం కావడంతో ఆర్టీసీ జేఏసీ నాయకులు సమ్మె వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. కాగా తమ డిమాండ్లు నెరవేర్చాలని లేదంటే ఈనెల 7 నుంచి రాష్ట్రవ్యాప్త సమ్మెకు దిగుతామని ఆర్టీసీజేఏసీ నాయకులు ప్రభుత్వానికి, యాజమాన్యానికి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో చర్చలు జరిపిన జేఏసీ నాయకులు.. తమ డిమాండ్లకు ప్రభుత్వం సమ్మతించడంతో సమ్మె వాయిదా వేస్తున్నట్టు వెల్లడించారు.

## నేటి మాట

గెలుపు గురించి అతిగా ఆలోచించొద్దు, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకో చాలు



- అబ్రహం లింకన్

## కుటుంబ పెద్దే చేతులెత్తేస్తే ప్రజల భద్రత ఏంటి?




- సీఎం వ్యాఖ్యలపై విరుచుకుపడ్డ బండి సంజయ్
- రాహుల్ హామీలపై బీజేపీ ధ్వజం
- కాంగ్రెస్ పార్టీని హామీల మోసాలు చేసిన పార్టీ
- రాజీవ్ రహదారి పై అసలైన బాధ్యులు ఎవరు?
- కాంగ్రెస్ డ్రామాలకు ప్రజలు బాధితులు : బండి సంజయ్




## సోలార్ విద్యుత్ గమ్యం తగ్గించవద్దు:

### కేంద్ర మంత్రి జోషికి డిప్యూటీ సీఎం భట్టి విజ్ఞప్తి

సోలార్ విద్యుత్ రంగానికి కేంద్రం తీసుకొచ్చిన తాజా విధానాలపై, రాష్ట్రానికి అందాల్సిన ప్రాజెక్ట్ మంజూరులపై భట్టి చర్చలు జరిపారు. కేంద్రం మొట్టమొదట తెలంగాణకు 4,000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తికి మంజూరు చేసిన ప్రణాళికను ఇప్పుడు 1,000 మెగావాట్లకు పరిమితం చేసినట్టు సమాచారం అందిందని భట్టి పేర్కొన్నారు.

## ఉగ్రదాడిపై సమాచారమున్నా.. ఎందుకు భద్రత కల్పించలేదు..? : ఖర్గే

2 లో

## విశాఖ మెట్రో్.. మరో అడుగు







## ఏపీ మద్యం కేసులో మరో ముగ్గురు

ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టిస్తున్న లిక్కర్ స్కాం కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఇప్పటికే నలుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన సీఐడీ, తాజాగా మరో ముగ్గురు పేర్లను నిందితులుగా చేర్చింది. విజయవాడ ఏసీబీ ప్రత్యేక కోర్టులో మంగళవారం సీఐడీ మెమో దాఖలు చేసింది.

## ప్రతి రూపాయికి లెక్క చెప్పాం - మంత్రి పొంగులేటి

సూర్యాపేట జిల్లా పాలేరు గ్రామంలో రూ.15 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సూర్యాపేట–అశ్వారావుపేట జాతీయ రహదారి అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ఖజానా ఖర్చుపై అసెంబ్లీలో పూర్తి వివరాలు ప్రజల ముందు ఉంచినట్టు తెలిపారు.

“గత ప్రభుత్వ కాలంలో జరిగిన అప్పులన్నింటినీ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో సుస్పష్టంగా వివరించారు,” అని మంత్రి పేర్కొన్నారు. ప్రధాన ప్రతిపక్షం అసెంబ్లీలో అభద్రత చర్యలకు పాల్పడి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు.

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీకి దాదాపు 15 నెలలు దూరంగా ఉన్నారని, ప్రజా సమస్యలపై వారి స్పందన సమయంలోకిదే పరిమితమవుతోందని మంత్రి విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల మధ్యనూ సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉందని, ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, ఇతర స్థానిక నేతలు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిపై సమాచారమున్నా.. ఎందుకు భద్రత కల్పించలేదు..?: ఖర్గే

పహల్గాం ఉగ్రదాడి వ్యవహారానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆరోపణలు చేశారు. పహల్గాంలో మరింత భద్రత ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. ‘సంవిధాన్ బచావో’ పేరుతో రాంచీ వేదికగా నిర్వహించిన సభలో ఖర్గే ఈ విధంగా స్పందించారు.

“దేశంలో పరిస్థితుల గురించి మీ అందరికీ తెలుసు. పహల్గాం ఉగ్రదాడి ఘటనకు సంబంధించి నిఘా వైఫల్యం ఉందని ప్రభుత్వం అంగీకరించింది. ఇంటెలిజెన్స్‌ను పటిష్ఠ పరచుకుంటామని వాళ్లే చెప్పారు. దాడికి మూడు రోజుల ముందే నిఘా సమాచారం ఉందని నాకు తెలిసింది. అలాంటప్పుడు అక్కడ తగినంత భద్రతా ఏర్పాట్లు ఎందుకు చేయలేదని ప్రశ్నిస్తున్నా ” అని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

ఏదేమైనా పహల్గాం దాడికి వ్యతిరేకంగా పాకిస్థాన్‌పై ఎటువంటి చర్య తీసుకున్నా ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతుగా నిలుస్తుందని మల్లికార్జున ఖర్గే మరోసారి స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా దేశమే తొలి ప్రాధాన్యమన్నారు. రాజకీయ విభేదాలకంటే జాతీయ ఐక్యతే ముఖ్యమన్నారు. ఇక కేంద్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చేసిన ఖర్గే.. ప్రభుత్వరంగ సంస్థలను మూసివేయడమే మోదీ విధానమని ఆరోపించారు. ఆదివాసీ నేతలను భయపెట్టే ధోరణిని అవలంబించకూడదని కేంద్రానికి సూచించారు.

## కుటుంబ పెద్దే చేతులెత్తేస్తే ప్రజల భద్రత ఏంటి?

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ప్రజల్లో భయం పెంచేలా మాట్లాడడం బాధాకరమన్నారు.

“రాష్ట్రానికి ఎవరూ అప్పు ఇవ్వడంలేదని, బ్యాంకులు కూడా దొంగల్లా చూస్తున్నాయని సీఎం మాట్లాడటం బాధ్యతారాహిత్యానికి నిదర్శనం,” అని బండి సంజయ్ విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అపాయింట్‌మెంట్ ఇవ్వలేదన్న ఆరోపణలు అసత్యమన్నారు. “ఇలా మాట్లాడటం కాంగ్రెస్ పార్టీ కల్చర్ కావచ్చు,” అంటూ సెటైర్లు వేసారు.

రాష్ట్రానికి ఉన్న ఆర్థిక ఇబ్బందులు ప్రజల్లో మరింత నిరాశకు దారితీస్తున్నాయని, ముఖ్యమంత్రి ధైర్యం చెప్పాల్సిన సమయంలో బాధ్యతల నుంచి చేతులు దులిపేస్తున్నారని ఆయన ఆరోపించారు. “కుటుంబ పెద్దే చేతులెత్తేస్తే, కుటుంబం పరిస్థితి ఎలా ఉంటుందో రాష్ట్ర పరిస్థితి కూడా అలాగే ఉంటుంది,” అని సంజయ్ వ్యాఖ్యానించారు.

ఇదిలా ఉండగా, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయలేమన్న సంకేతాలు సీఎం మాటల ద్వారా స్పష్టమవుతున్నాయని విమర్శించారు. మహిళలకు రూ.2,500 నకదు, వృద్ధులకు రూ.4,000 పెన్షన్, నిరుద్యోగ భృతి, విద్యార్థులకు ఆర్థిక భరోసా వంటి హామీలు అమలయ్యేలా కనిపించడం లేదని చెప్పారు.

రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ నేతలు ప్రజలకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేసిన బండి సంజయ్, “సంవిధానాన్ని చేతబట్టి ఇచ్చిన మాటలేమయ్యాయి?” అని ప్రశ్నించారు. “కాంగ్రెస్ పాలన ‘ఖేల్ ఖతం %-% దుకాణ్ బంద్’ స్థితిలోకి వెళ్తోంది,” అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## పాక్ కు భారీ షాకిచ్చిన భారత్... వరద ముంపులో పాకిస్తాన్ నగరాలు

ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి లో 26 మంది, చాలామంది టూరిస్టులు మరణించిన సంగతి తెలిసిందే. ఈ దాడి వెనక పాకిస్తాన్ ఉందని భారత్ ఆరోపిస్తోంది. దీనికి ప్రతీకారంగా భారత్ ఇండస్ వాటర్ ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ ఒప్పందం ప్రకారం, చీనాబ్, ఇండస్, జీలం నదుల నీటిని పాకిస్తాన్‌కి వదలాలి. కానీ, ఒప్పందం నిలిపివేయడంతో.. భారత్ ఈ డ్యామ్‌ల గేట్లను మూసి, ఆ తర్వాత ఒక్కసారిగా తెరిచి నీటిని విడిచిపెట్టింది. డ్యామ్‌ల గేట్లు తెరవడంతో చీనాబ్ నదిలో నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగింది. సియాల్‌కోట్ , పంజాబ్ ప్రావిన్స్ ప్రాంతాల్లోని ఇతర పట్టణాల్లో వరద ముప్పు ఏర్పడింది.

నీటి ప్రవాహం వల్ల పాకిస్తాన్ పంజాబ్‌లోని వ్యవసాయ భూములు, గ్రామాలు వరదలో మునిగి పోనున్నాయి. సోషల్ మీడియాలో కొందరు పాకిస్తానీలు ఈ చర్యను “నీటి యుద్ధం” అని అభివర్ణిస్తున్నారు. భారత్ ఉద్దేశపూర్వకంగా వరదలు సృష్టించిందని ఆరోపిస్తున్నారు. అయితే భారత అధికారులు ఇది “సిల్ట్ ఫ్లషింగ్” (డ్యామ్‌లో పేరుకున్న బురదను తొలగించే ప్రక్రియ) అని, రొటీన్ డ్యామ్ మెయింటెనెన్స్ అని చెప్పినా.. చాలా మంది దీన్ని పాకిస్తాన్‌కి హెచ్చరికగా భావిస్తున్నారు. ఇప్పుడు ఈ విషయం రెండు దేశాల మధ్య హాట్ టాపిక్ గా మారింది.

## ఏపీ మద్యం కేసులో మరో ముగ్గురు

ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టిస్తున్న లిక్కర్ స్కాం కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఇప్పటికే నలుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన సీఐడీ, తాజాగా మరో ముగ్గురు పేర్లను నిందితులుగా చేర్చింది. విజయవాడ ఏసీబీ ప్రత్యేక కోర్టులో మంగళవారం సీఐడీ మెమో దాఖలు చేసింది. ఈ ముగ్గురుధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, గోవిందప్పలుఇప్పటివరకు అనుమానితులుగా ఉన్నారు. ఇప్పుడు వారు నిందితులుగా మారారు. వారి పేర్లను సీఐడీ ఏ -31, ఏ-32, ఏ-33గా పేర్కొంది.

నిందితులుగా మారిన ఈ ముగ్గురు ఇప్పటికే సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని వారు దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఈ కేసును ఏపీ హైకోర్టులోనే విచారించాలని స్పష్టంగా తెలిపింది. వీరు గతంలో కూడా ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసినప్పటికీ, అప్పట్లోనూ వారిని నిరాశే ఎదురైంది.

సీఐడీ దూకుడుగా విచారణ కొనసాగిస్తోంది. ముఖ్య నిందితుడు రాజ్‌కేసిరెడ్డి అరెస్ట్‌తో ఈ కేసు వేగం పుంజుకుంది. రిమాండ్‌లో ఉన్న అతన్ని ప్రశ్నిస్తూ మరిన్ని వివరాలను సేకరిస్తోంది. తాజా పరిణామాల నేపథ్యంలో ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, గోవిందప్ప అరెస్ట్‌లు కూడా త్వరలోనే జరగవచ్చని వర్గాలు అంటున్నాయి. కృష్ణమోహన్ రెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఓఎస్డీగా పనిచేయగా, ధనుంజయ్ రెడ్డి ఐఏఎస్ అధికారి కావడం కేసుకు మరింత సంచలనం కలిగిస్తోంది.ఇప్పటికే రిమాండ్‌లో ఉన్న నలుగురు నిందితుల రిమాండ్‌ను ఏసీబీ కోర్టు ఈ నెల 20వ తేదీ వరకు పొడిగించింది. మంగళవారం ముగిసిన రిమాండ్ నేపథ్యంలో సిట్ అధికారులు ఇద్దరు నిందితులు సజ్జల శ్రీధర్ రెడ్డి, పైలా దిలీప్‌లను కోర్టులో హాజరుపరిచారు. మరో ఇద్దరుకసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, చాణక్యకస్టడీలో ఉన్నట్లు అధికారులు కోర్టుకు తెలియజేశారు.

## తెలంగాణను పేద రాష్ట్రంగా చూపడం తగదు -ఎంపీ ఈటల

తెలంగాణ రాష్ట్రం ఎప్పుడూ పేద రాష్ట్రంగా ఉండలేదని, అభివృద్ధిలో ముందుండే ప్రాంతంగా చరిత్ర కలిగి ఉందని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. మంగళవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

“తెలంగాణలో స్వాతంత్ర్యానికి ముందే రైలు, విద్యుత్, టెలిఫోన్ వంటివి అందుబాటులో ఉండేవి. రాష్ట్రంలో ఎన్నో చెరువులు ఉండే ప్రాంతంగా కూడా తెలంగాణ ప్రసిద్ధి చెందింది,” అని ఈటల గుర్తు చేశారు. ఒకే వ్యక్తిని లేదా పార్టీని తప్పుపట్టేందుకు, తెలంగాణను ఆర్థికంగా పతనమైన రాష్ట్రంగా చూపడం అన్యాయమన్నారు.

రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధి, ధాన్యం దిగుబడులు, బడ్జెట్ పరిమాణం వంటి అంశాల్లో తెలంగాణ దేశంలో ముందున్నదని తెలిపారు. రాష్ట్ర ఆదాయం 2014లో రూ.29 వేల కోట్లు ఉండగా, 2023–24 నాటికి అది రూ.1.19 లక్షల కోట్లకు చేరిందని, 2024–25లో ఇది రూ.1.25 లక్షల కోట్లు దాటే అవకాశం ఉందని చెప్పారు. అలాగే పన్నేతర ఆదాయం కూడా పదేళ్లలో రూ.6 వేల కోట్ల నుంచి రూ.20 వేల కోట్లకు పెరిగిందని వివరించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని, తెలంగాణలోనూ అదే దిశగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని విమర్శించిన ఈటల, పాలన కొనసాగించలేనిపక్షంలో ఆయన రాజీనామా చేయాలని సూచించారు.

## మరోసారి హైడ్రా భారీ కూల్చేతలు..

హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాల తొలగింపు చర్యలు మళ్లీ వేగం పెంచాయి. మంగళవారం ఉదయం గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ సెంటర్ వద్ద హైడ్రా అధికారులు మినీ హాల్, ఫుడ్ కోర్ట్‌లతో పాటు అనుమతులులేని ఇతర నిర్మాణాలపై కూల్చివేతలు చేపట్టారు.

ఇదే సందర్భంలో, మూడు భారీ హిటాచ్ యంత్రాల సహాయంతో అధికారులు నిర్మాణాల తొలగింపును ప్రారంభించగా, పోలీసులు ఘటనా స్థలానికి భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ పరిధిలో జరిగిన ఈ చర్యల్లో అనేక గదులు, రెస్టారెంట్లు, ఫుడ్ కోర్టులు, జీం2 ఐరన్ షెడ్లు, రేకుల ఫెన్సింగ్‌లు తొలగింపునకు గురయ్యాయి.

అక్రమ నిర్మాణాల వల్ల ప్లాట్ యజమానులకు నష్టం కలుగుతోందని పలువురు నివాసితులు ఆరోపించారు. తమ స్థలాలు కనబడకుండా ఇతరులు ఆక్రమణలు జరిపినట్టు వారు ఫిర్యాదు చేశారు. అనుమతులులేని నిర్మాణాలపై నిర్దాక్షిణ్యంగా వ్యవహరించనున్నట్లు అధికారులు హెచ్చరించారు. నగర ప్రణాళికకు విఘాతం కలిగించే నిర్మాణాలపై చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

హైదరాబాద్ నగర అభివృద్ధి సంస్థ (హైడ్రా) ప్రకారం, ఈ చర్యలు నగర అభివృద్ధికి తోడ్పడే విధంగా, భవిష్యత్‌లో అక్రమ కట్టడాలకు అడ్డుకట్ట వేసే దృష్టితో తీసుకున్నట్లు తెలిపారు. “శాసన పరంగా అనుమతులు లేని నిర్మాణాలపై కఠినంగా వ్యవహరిస్తాం. నగర శ్రేయస్సు కోసం ఈ చర్యలు అవసరం,” అని అధికారులు వెల్లడించారు.

## విశాఖ మెట్రో.. మరో అడుగు

విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోంది. ప్రాజెక్ట్ ప్లానింగ్, టెండర్ల ప్రక్రియ, పనుల పర్యవేక్షణ మరియు ప్రాజెక్ట్ పూర్తి కోసం కన్సల్టెన్సీ ఎంపికకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ క్రమంలో, ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ విశాఖలో ఈ రోజు ప్రీబిడ్ సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశంలో 28 దేశీయ, విదేశీ కన్సల్టెన్సీల ప్రతినిధులు హాజరయ్యారు. వీరిలో 14 సంస్థలు నేరుగా మరియు 8 సంస్థలు ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నాయి. టెండర్లు దాఖలు చేసేందుకు గడువు జూన్ 8 వరకూ ఉండగా, జూన్ 9న టెండర్లు ఓపెన్ చేసి కన్సల్టెన్సీని ఎంపిక చేయనున్నారు. కన్సల్టెన్సీ ఎంపిక తర్వాత, ప్రాజెక్ట్ నిర్మాణం కార్యాచరణలోకి రానుంది.

ఈ ప్రాజెక్ట్ యొక్క పూర్తి అవధి 3 సంవత్సరాలు. ఏపీ ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించినట్లుగా, వచ్చే మూడేళ్లలో విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టు పూర్తి చేయాలని లక్ష్యంగా వేగంగా ముందుకు సాగుతోంది. టెండర్ల ప్రక్రియ కూర్చిన తరువాత, ఈ ప్రాజెక్ట్ కోసం అవసరమైన నిధులను కేంద్రం నుంచి పొందే ప్రయత్నం చేస్తున్నారు.

ప్రాజెక్ట్ కోసం అంచనా మొత్తం నిధులు రూ.11,498 కోట్లు కాగా, భూ సేకరణ కోసం 882 కోట్లు ఖర్చయ్యే అవకాశముందని ప్రభుత్వం భావిస్తోంది. 99.75 ఎకరాల భూమి ఈ ప్రాజెక్టుకు అవసరమవుతుందని వెల్లడించింది. విశాఖలో మొదటి మూడు కారిడార్లు నిర్మించాల్సిన అవసరం ఉంది. మొదటి కారిడార్ 46.23 కిలోమీటర్ల పొడవులో, రెండో కారిడార్ 5.07 కిలోమీటర్ల పొడవులో, మూడో కారిడార్ 6.75 కిలోమీటర్ల పొడవులో అమలు చేయాలని ప్రతిపాదన ఉంది.

అంతేకాక, ఇప్పటి వరకు కేంద్రం నుంచి ఎటువంటి హామీ లభించకపోయినప్పటికీ, కేంద్రంతో ఉన్న మంచి సంబంధాల కారణంగా పూర్తి సహకారం అందిస్తామని ప్రభుత్వం భావిస్తోంది.

## నేడు హైదరాబాద్, వైజాగ్ లో మాక్ డ్రిల్స్.. కేంద్రం కీలక ఆదేశాలు

పహెల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్–పాకిస్తాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అత్యవసర సమయాల్లో ఎలా స్పందించాలనే దానిపై పౌరులను సమాయత్తం చేసేందుకు రేపు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఇవాళ యుద్ధ సన్నద్ధతపై కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు సివిల్ డిఫెన్స్, ఎన్డీఆర్ఎఫ్ డీజీలు, ఎన్డీఎంఏ అధికారులు హాజరయ్యారు. సీఎస్‌లతో గోవింద్ మోహన్ వీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు. రేపటి మాక్ డ్రిల్స్‌పై రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు దిశానిర్దేశం చేశారు.

ఎయిర్ పోర్టులు, జనసమర్ధ ప్రాంతాల్లో..

దేశవ్యాప్తంగా రేపు 244 జిల్లాల్లో మాక్ డ్రిల్ నిర్వహించబోతున్నారు. ఈ మేరకు దాడులకు అవకాశం ఉన్న జిల్లాలను 3 కేటగిరీలుగా విభజించారు. కేటగిరీ 1లో అణువిద్యుత్ కేంద్రాలు ఉన్న జిల్లాలు ఉన్నాయి. ఢిల్లీ, ముంబై, సూరత్, వడోదర, కక్రాపూర్, తారాపూర్, తాల్చేర్, కోట, రావత్, చెన్నై, కల్పక్కం, నరోరా వంటి జిల్లాలు ఉన్నాయి. ఇక రెండో జాబితాలో హైదరాబాద్, విశాఖపట్నం సహా 201 జిల్లాలు, మూడో లిస్టులో 45 జిల్లాలు ఉన్నాయి. కాగా హైదరాబాద్, విశాఖలోని ఎయిర్ పోర్టులు, జన సమర్ధ ప్రాంతాల్లో ఈ మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నారు. ఈ సన్నాహక కార్యక్రమంలో భాగంగా ప్రజలకు శిక్షణ, అవగాహన కల్పించడంపై ఇవాళ్టి భేటీలో చర్చించారు. వైమానిక దాడి సైరన్‌ను ఎలా అనుసరించాలి? బ్లాక్ అవుట్ పరిస్థితిలో ఏమి చేయాలో చెప్పాలని సూచించారు. ప్రథమ చికిత్స కోసం ఇంట్లో ఉంచుకోవాల్సిన వస్తువులు.. మందుల గురించి కేంద్ర హోంశాఖ మీటింగ్‌లో చర్చించారు.

ప్రధాని మోడీతో అజిత్ దోవల్ భేటీ

భారత్–పాక్ మధ్య ఉద్రిక్తతల వేళ ఇవాళ ప్రధాని నరేంద్ర మోడీతో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ భేటీ అయ్యారు. ఉగ్రవాదాన్ని భారత్‌పైకి ఉసిగొల్పుతున్న పాక్‌కు భారత్ బదులిచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత భద్రతా పరిస్థితిపై ఈ భేటీలో చర్చించారు.

## రేవంత్ కు ఒక్క క్షణం కూడా సీఎం పదవిలో ఉండే అర్హత లేదు - జగదీష్ రెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. సీఎం పదవికి రేవంత్ రెడ్డి అనర్హుడని, ఆయన వెంటనే రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

మంగళవారం మీడియాతో మాట్లాడిన జగదీష్ రెడ్డి, “బీఆర్ఎస్ తొలినుంచి చెబుతోన్న విషయాలన్నీ ఇప్పుడు నిజమవుతున్నాయి. పాలనాపరమైన అనుభవం లేకుండా, ఏకంగా ముఖ్యమంత్రి పదవిలో ఉన్న రేవంత్ తీరు పదో తరగతి విద్యార్థి ఓనమాలు నేర్చుకుంటున్నట్టుంది,” అని ఎద్దేవా చేశారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఆందోళన అవసరం లేదని, కానీ పరిపాలన మాత్రం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. “కేసీఆర్ పాలనలో రాష్ట్ర ఆదాయం రూ 2.5 లక్షల కోట్లకు పైగా పెరిగింది. కానీ ప్రస్తుత పాలనలో ఆదాయం తగ్గుతున్నా, మంత్రుల సంపాదన పెరుగుతోంది,” అంటూ మండిపడ్డారు. అదనంగా, “దొంగ ఏడుపులతో ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు,” అని అన్నారు.

“రాష్ట్ర ఆదాయం లూటీ అవుతూ ఢిల్లీకి మోసుకెళ్లబడుతోంది. హామీలను నెరవేర్చలేక, ప్రజల దృష్టిని మళ్లించేందుకు అబద్ధాల వర్షం కురుస్తోంది” అని ఆరోపించారు. మంత్రులు ఒక్క సంవత్సరం ఖర్చు తగ్గిస్తేనే అన్ని హామీలు అమలు చేయడం సాధ్యమని తెలిపారు.

తెలంగాణ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపై ఉందని చెప్పిన జగదీష్ రెడ్డి, సీఎం మాటలతో రాష్ట్ర పరువు దెబ్బతింటోందని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలతో రాష్ట్ర రాజకీయాలలో మరింత ఉత్కంఠ నెలకొనే అవకాశముంది.

## సోలార్ విద్యుత్ గమ్యం తగ్గించవద్దు: కేంద్ర మంత్రి జోషికి డిప్యూటీ సీఎం భట్టి విజ్ఞప్తి

నవీన విద్యుత్ ఉత్పత్తి అవకాశాల్లో తెలంగాణను ముందుండేలా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వం, సోలార్ విద్యుత్ రంగంలో కీలక అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో కేంద్ర గనుల శాఖ మంత్రి ప్రహ్లాద జోషిని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లూ భట్టి విక్రమార్క మంగళవారం కలిశారు.

ఈ సందర్భంగా సోలార్ విద్యుత్ రంగానికి కేంద్రం తీసుకొచ్చిన తాజా విధానాలపై, రాష్ట్రానికి అందాల్సిన ప్రాజెక్ట్ మంజూరులపై భట్టి చర్చలు జరిపారు. కేంద్రం మొట్టమొదట తెలంగాణకు 4,000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తికి మంజూరు చేసిన ప్రణాళికను ఇప్పుడు 1,000 మెగావాట్లకు పరిమితం చేసినట్టు సమాచారం అందిందని భట్టి పేర్కొన్నారు. ఈ నిర్ణయం రాష్ట్ర అభివృద్ధిపై ప్రభావం చూపవచ్చని ఆయన హెచ్చరించారు. ప్రస్తుతం మహిళా స్వయం సహాయక సంఘాలతో కలసి 1,000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కోసం ఇప్పటికే ఒప్పందాలు (ఎంఓయూలు) కుదిరినట్టు ఆయన గుర్తుచేశారు. అలాగే, రైతుల స్థాయిలో సౌర పంపులు ఏర్పాటు చేసి 4,000 మెగావాట్ల విద్యుత్ లక్ష్యాన్ని సాధించాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం ముందుంచినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయాన్ని పునర్విచారణ చేసి, రాష్ట్రానికి అప్పటికే ఇచ్చిన హామీ ప్రకారం పూర్తి స్థాయిలో మద్దతు ఇవ్వాలని భట్టి కేంద్ర మంత్రిని కోరారు.

తెలంగాణను గ్రీన్ ఎనర్జీ గమ్యంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ఇందుకు కేంద్రం కూడా తమ సహకారం ఇవ్వాలని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు

## “రేవంత్ రెడ్డి అర్హతలేని వాడని నిరూపించుకున్నాడు” -సీఎం వ్యాఖ్యలపై కేటీఆర్ ఘాటు స్పందన

మొదటి పేజీ తరువాయి

విధానాలలో స్థిరత్వం గల్లంతైందన్న విమర్శ

బీఆర్ఎస్ హయాంలో రైతు బంధు, విద్యుత్ సరఫరా వంటి పథకాల ద్వారా రాష్ట్రం స్థిరత సాధించిందని, ప్రస్తుతం అన్ని రంగాల్లో గందరగోళం నెలకొన్నదని విమర్శించారు. “రైతులు, ఉద్యోగులు, విద్యార్థుల కోణంలో హామీలు తీరకపోవడం, రియల్ ఎస్టేట్ సంక్షోభం, ట్యాక్స్ ఆదాయం తగ్గుదల ం ఇవన్నీ కాంగ్రెస్ పాలన వైఫల్యానికి నిదర్శనాలు,” అన్నారు.

ఆర్టీసీ సమ్మెపై స్పందన

బుధవారం (మే 7) నుంచి ఆర్టీసీ కార్మికులు సమ్మెకు సిద్ధమవుతున్న నేపథ్యంలో, కేటీఆర్ స్పందిస్తూ, “సమ్మె చేయకూడదని మేము కోరుతున్నాం. కానీ కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నదే ఉద్యోగుల డిమాండ్,” అని తెలిపారు.

## గాలి జనార్ధన్ రెడ్డికి ఏడేళ్ల జైలు శిక్ష..

మొదటి పేజీ తరువాయి

అయితే, విచారణ సందర్భంగా గాలి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. నా వయసుతో పాటు సామాజిక సేవలను గుర్తించి శిక్షను తగ్గించాలని కోరాగా.. 10 సంవత్సరాల శిక్ష ఎందుకు వేయకూడదు అని అతడ్ని సీబీఐ కోర్టు జడ్జి ప్రశ్నించారు. మీరు యావ జీవ శిక్షకు అర్హులని తేల్చి చెప్పారు న్యాయమూర్తి. ఇక, తాను సామాజిక సేవ చేయడానికి ఇంకా నాలుగు సంవత్సరాల పైబడి ఉంది అన్నారు. ఈ నేపథ్యంలో శిక్ష తగ్గించాలని గాలి జనార్ధన్ రెడ్డి కోరారు. బళ్లారితో పాటు గంగావతిలో తనను ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు గాలి. తాను ఇప్పుడు ప్రజా సేవ చేస్తున్నాను.. అందుకే ప్రజలు నన్ను ఆదరిస్తున్నారని గాలి జనార్ధాన్ రెడ్డి వెల్లడించారు.

కాగా, ఓబులాపురం అక్రమ మైనింగ్‌పై 2009లో అప్పటి ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు సీబీఐ విచారణకు కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. 2007 జూన్ 18వ తేదీన అనంతపురం జిల్లాలోని ఓబుళాపురం దగ్గర 95 హెక్టార్లలో గాలి జనార్ధన్‌రెడ్డి కంపెనీకి ఇనుప ఖనిజం గనుల లీజులు కట్టబెట్టింది అప్పటి వైఎస్ఆర్ సర్కార్. అయితే, ఇనుప ఖనిజం తవ్వకాలు, రవాణా–అమ్మకాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపణలు రావడంతో 2009 డిసెంబర్ 7వ తేదీన సీబీఐ కేసు ఫైల్ చేసింది. ఇక, 2011లో మొదటి ఛార్జిషీట్ దాఖలు చేయగా.. గాలి జనార్ధన్‌రెడ్డి, గాలి పీఏ మెఫజ్ అలీఖాన్, సబితా ఇంద్రారెడ్డి, వీడీ రాజగోపాల్, కృపానందం, బీవీ శ్రీనివాస్ రెడ్డిల పేర్లు ఛార్జిషీట్‌లో నమోదు చేర్చారు. మొత్తం 4 అభియోగపత్రాల్లో 9 మందిని నిందితులుగా సీబీఐ చేర్చింది.

## 40 మంది ఆర్టీసీ కార్మికుల ఉసురు తీసింది మీరు కాదా?.. మంత్రి సీతక్క ఫైర్..

మాజీ మంత్రి కేటీఆర్ పై మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. తాజాగా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క తిప్పికొట్టారు. సీఎం రేవంత్ రెడ్డి పై అనవసర వ్యాఖ్యలతో కేటీఆర్ తన అసహనాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు.గత ప్రభుత్వం కొన్ని వర్గాలకే కొమ్ముకాసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆరోపించారు. కేసీఆర్ అప్పు.. తెలంగాణ భవిష్యత్తుకు ముప్పుగా దాపురించిందన్నారు. కేసీఆర్ నిర్వాహకం వల్ల నెలకు 6 వేల కోట్ల ప్రజాధనాన్ని అప్పల చెల్లింపుల కోసం మళ్లించాల్సి వస్తుందన్నారు. సత్తా ఉన్న నాయకుడు కేసీఆర్ అయితే.. పత్తా లేకుండా ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. సత్తా ఉంటే అసెంబ్లీకి వచ్చి సత్తా నిరూపించుకోవాలని మండిపడ్డారు.

ఉద్యోగుల పోరాటాన్ని వాడుకున్న చరిత్ర బీఆర్ఎస్ ది అని మంత్రి సీతక్క ఆరోపించారు. 40 మంది ఆర్టీసీ కార్మికుల ఉసురు తీసింది మీరు కాదా? అని ప్రశ్నించారు. ఉపాధ్యాయ, ఉద్యోగ నాయకుల ఇంటి తలుపులు పగుల గొట్టింది ఎవరని అడిగారు. ఎందరో ఉద్యమకారులను అవమాన పరిచి బయటకు పంపిన చరిత్ర తమదని బీఆర్ఎస్ నాయకులపై విమర్శలు గుప్పించారు. అప్పులు, అమ్మకాలు తప్ప మీరు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. మీరు చేసిన అభివృద్ధి ఒక గాలి బుడగ అని ఎన్నికల్లో ప్రజలే తేల్చారని.. మీ అప్పుల మూలంగా ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అయినా ఎక్కడా సంక్షేమానికి లోటు లేకుండా చూస్తున్నామని తెలిపారు.

KR TV క్రాంతి
# తెలంగాణ
epaper.krtvnews.com

# రోహింగ్యాలు భారత్ నుంచి తిరిగి వెళ్లిపోవాలి







మోత్కూర్ 06మే (క్రాంతి న్యూస్): మోత్కూర్ మండల్ పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ మరియు మోత్కూర్ పోలీస్ స్టేషన్ కు వినతి పత్రం ఇచ్చిన బిజెపి నాయకులు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలో వివిధ ప్రాంతాల నుండి, వివిధ దేశాల నుండి వచ్చి అక్రమంగా మదర్సాలలో మరియు రద్దీ కూడళ్ళలో నివాసం ఏర్పాటు చేసుకున్న వ్యక్తులను గుర్తించి, వారి ప్రాంతాలకు వారిని పంపించి తగు చర్యలు గైకొనుట గురించి. ప్రస్తుతం పెహల్గాంలో అమాయక యాత్రికులపై జరిగిన మారణకాండ విషయములో భారతదేశ ప్రభుత్వం అక్రమంగా పాకిస్తాన్ మరియు రొహింగ్యాలను దేశం విడిచి వెళ్ళాలని ఆదేశించినది. అయినా కూడా కొంతమంది అక్రమంగా భారతదేశంలో నివసిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈక్రమంలో మన మండలంలో కూడా ఉపాధి పేరుతో మేస్త్రి, కూలీలుగా సుమారు 4000 వేల నుండి 5000 వేల వరకు అక్రమంగా మదర్సాలలో మరియు వివిధ రద్దీ కూడళ్లలో నివాసం ఏర్పాటు చేసుకొని ఉన్నారు.కావున వారిని గుర్తించి వెంటనే వారి వారి ప్రాంతాలకు పంపే విధంగా తక్షణ చర్యలు గైకొని, వారి నుండి ఉన్న ప్రమాదాలు, ముప్పు నుండి అమాయకులను కాపాడి మోత్కూరు ప్రాంత వాసులను కాపాడగలరని మనవి చేయుచున్నాము.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుదె మధుసూదన్ యాదవ్,జిల్లా నాయకులు మోత్కూరు మండల ఇంచార్జ్ ఏనుగు జితేందర్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, వేముల దశరథ, పైళ్ల సతీష్, నాయిని ఉపేందర్, జినుకల దశరథ తదితరులు పాల్గొన్నారు

# వేసవి శిక్షణ శిబిరాలను పర్యవేక్షించిన - మండల ఎం ఈ ఓ ఏకాంబరం



రామగుండం,06 మే (క్రాంతి న్యూస్ ):పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివాడ గ్రామంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష, జిల్లా విద్యాశాఖ అధికారులు డి. మాధవి నేతృత్వంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల ఎంఈఓ ఏకాంబరం మాట్లాడుతూ అంతర్గాం మండలంలో ప్రభుత్వ పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాలు యధావిధిగా కొనసాగిస్తామని, దీనిలో భాగంగానే గోలివాడ గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు కనీస సామర్థ్యాలు గుణితం, ఇంగ్లీషు, తెలుగు మర్చిపోకుండా ఆటపాటలతో ఈ శిబిరం వాలింటర్ బి. సరిత నేర్పిస్తారని అన్నారు. అనంతరం మండల ఎంఈఓ ఏకాంబర పాఠశాలలో పర్యవేక్షించి, వేసవి శిక్షణ శిబిరాలు పాఠశాలలో ని పిల్లలకు ఏవిధంగా శిక్షణ శిబిరాలు కొనసాగిస్తున్నారు. అలాగే విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించామని మండల ఎంఈఓ ఏకాంబరం తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటర్ బి సరిత విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏసీబీ అధికారుల దాడులు




ములుగు,06 మే (క్రాంతి న్యూస్ ):ములుగు జిల్లా జిల్లా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఏసీబీ అధికారుల దాడిలో పట్టుబడ్డ జిల్లా పరిషత్ సూపరిండెంట్ సుధాకర్, జూనియర్ అసిస్టెంట్ సౌమ్య. 25 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన జిల్లా పరిషత్ ఉద్యోగులు, తోటి ఉద్యోగుల సహాయంతో పట్టుకున్న ఏసీబీ అధికారులు

# ఏప్రిల్ లో 93% ఉత్పత్తి సాధించిన కొత్తగూడెం ఏరియా




భద్రాద్రి కొత్తగూడెం ,06 మే (క్రాంతి న్యూస్ ): కొత్తగూడెం ఏరియా 2025-2026 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నెలకు కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించబడిన 13.07 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 12.09 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 93% ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం జరిగినది అని అదే విధముగా 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి తేదీ.05.05.2025 వరకు 14.57 లక్షల టన్నులకు గాను 14.35 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 98 శాతం ఉత్పత్తి లక్ష్యం సాదించమని మరియు రోడ్డు మరియు రైల్ ద్వారా 13.76 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగినది అదే విధముగా 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి తేదీ 05.05.2025 వరకు 16.12 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగినది అని కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలెం రాజు పత్రిక ప్రకటనలో భాగంగా తెలియజేసారు.

కొత్తగూడెం ఏరియా ఇప్పటి వరకు 650 వారసులకు కారుణ్య నియామకాల క్రింద ఉద్యోగ అవకాశాలు కల్పించటం జరిగినధి మరియు 70 మందికి ఉద్యోగం బదులు ఏక మొత్తం చెల్లించటం జరిగినది. ఒకరికి నెలవారి బృతి మంజూరు చేయటం జరిగినది. గత ఆర్దిక సంవత్సరం(2023-24) లో 10 లక్షల వరకు ఇంటి రుణం పై వడ్డీ ని కొత్తగూడెం ఏరియా 347 దరఖాస్తులకు గాను 299 మందికి ఇంటి రుణంపై వడ్డీని ఇవ్వడం జరిగింది మిగిలిన 33 మందికి సరైన పత్రాలు సమర్పించినచో మంజూరు పత్రాలు అందచేస్తామని తెలిపారు. అదే విధముగా ఇంటి రుణంపై వడ్డీ కొరకు నూతనంగా 15 మందికి మంజూరు పత్రాలు అందించామని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిఎం తో ఎస్. ఓ. టు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఏజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఏజిఎం (ఫైనాన్స్) కే. హాన సుమలత, డి.జి.ఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, డి.జి.ఎం (ఐ.ఈ) ఎన్. యోహన్, ప్రాజెక్టు ఆఫీసర్ జికేఓసి ఎం. రమేష్, మేనేజర్ పద్మావతి ఖని ఎం.వి.ఎన్. శ్యామ్ ప్రసాద్, అదికారులు మజ్జి మురళి, బి. శంకర్ అలాగే సింగరేణి సేవ సమితి కొ ఆర్డినేటర్ సాగర్ మరియు పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంధి పాల్గొన్నారు.

# అక్రమ వలసదారులను వెంటనే పంపించేయాలి

**చింతలచెర్వు శ్రీనివాసరావు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి**

**బిజెపి అధ్వర్యంలో పాల్వంచ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు**




పాల్వంచ,06 మే (క్రాంతి న్యూస్ ): పాకిస్తాన్, మయన్మార్,బంగ్లాదేశ్ నుండి మన దేశానికి అక్రమంగా వలస వచ్చి పాల్వంచ పట్టణ, మండల పరిధిలో నివసిస్తున్న రోహింగ్యాలను గుర్తించి,వెనక్కి పంపేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెర్వు శ్రీనివాసరావు అన్నారు.ఈరోజు రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు పాల్వంచ పట్టణ మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు పాల్వంచ తహశీల్దార్ కు వినతిపత్రం అందించారు. అనంతరం చింతలచెరువు శ్రీనివాస్ రావు మాట్లాడుతూ గత నెలలో జమ్మూ కాశ్మీర్ పహల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడిలో 28 మంది అమాయక పౌరులను పాకిస్తాన్ ఉగ్రవాదులు పొట్టనపెట్టుకొన్నరని, ఈ క్రూరమైనా దాడిని ఖండిస్తూ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు కు అన్ని మండల హెడ్ కోటర్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ నేపద్యంలో పాకిస్తాన్ చర్యలకు వ్యతిరేకంగా ప్రపంచంలోని అనేక దేశాలు భరత్ కు అండగా నిలుస్తున్నాయని, ప్రధాని నరేంద్ర మోడీ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంకల్పించారని, ఈ నేపథ్యంలో భారత రక్షణ దళాలకు పూర్తి స్వేచ్ఛనియడం శుభ పరిణామణి,పేర్కొన్నారు. అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అక్రమంగా నివసిస్తున్న ఎటువంటి చె పత్రాలు లేకుండా, గడువు ముగిసిన వీసాలు కలిగి ఉన్న, లేదా వీసాలు సస్పెండ్ చేయబడిన అక్రమ వలసదారులందర్నీ గుర్తించి అధికారులు వెంటనే దేశ బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు.

ఈకార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు రాపాక రమేష్, పోలోజు క్రాంతికుమార్, భూక్యా రవినాయక్, కటికల రంజిత్, బీమాల్ జైన్,కనుకుంట్ల వెంకటరెడ్డి, తాటికొండ కళ్యాణ్,మహేష్ వీరన్న,బాలు తదితరులు పాల్గొన్నారు.

# దరూల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



ధర్మారం,06 మే (క్రాంతి న్యూస్ ):దరూల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ధర్మారం మండల కేంద్రంలో మంగళవారం అంగడి కి వచ్చే ప్రజలకు దాహం తీర్చుడానికి చల్లని మినరల్ వాటర్ తో చలివేంద్రం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో దారూల్ ఖైర్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా చైర్మన్ డాక్టర్ ఖద్దూస్ , సభ్యులు రిజ్వాన్ , షకీల్ అహ్మద్, నజీబ్, ఆబిద్, ధర్మారం మండల దరూల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఎండి గౌస్ బాబా మాజీ ఎంపిటిసి తుమ్మల రాంబాబు మాజీ కోఆప్షన్ రఫీ , నూనె రవి , సొసైటీ సభ్యులు జావిద్, షకీల్, రఫీ, యాకుబ్,షరీఫ్, ఆజం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మారిన జర్నలిస్టు సమస్యలు పరిష్కారం కావట్లేదు

**హెల్త్ కార్డులు, అక్రిడేషన్లు వెంటనే ఇవ్వాలి**

**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య**



పాల్వంచ,06 మే (క్రాంతి న్యూస్ ): రాష్ట్ర ప్రభుత్వాలు మారిన జర్నలిస్ట్ ల సమస్యలను పట్టించుకోవడంలేదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవ పున్నయ్య ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడియేషన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంగళవారం పాల్వంచ ప్రెస్ క్లబ్ లో టిడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు రాళ్ల బండి కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బసవ పున్నయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు లో జర్నలిస్టులు ప్రాణాలు తెగించి ఉద్యమంలో ముందు భాగాన నిలిచారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత వచ్చిన ప్రభుత్వాలు జర్నలిస్టు సమస్యలను విస్మరించి వారి మనోభావాలు దెబ్బతినే విధంగా చేస్తున్నాయని అన్నారు. హెల్త్ కార్డులు పూర్తిస్థాయిలో ఇవ్వకపోవడంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఇప్పటివరకు 500 మంది జర్నలిస్టులపైగా చనిపోయారని అన్నారు. మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు వృత్తిపరమైన బాధ్యతలు పెరిగినప్పటికీ వారికి సామాజిక భద్రత లేకుండా పోయిందని అన్నారు. వారిపై జరుగుతున్న దాడులకు వెంటనే రక్షణ చట్టాలు తేవాలని డిమాండ్ చేశారు. మృతి చెందుతున్న వర్కింగ్ జర్నలిస్టుల కుటుంబాలకు రూ. 20 లక్షల ఎక్స్గ్రేషియా ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ లో ఉన్న అక్రిడేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టు లు సైతం వారి వృత్తి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ సమాజంలో ప్రత్యేక గుర్తింపులు పొందాలని, పేదల పక్షాల నిలబడి ప్రభుత్వ పథకాలు వారికి అదే విధంగా వార్త కథనాలు ప్రచురించాలని, అవినీతి, అక్రమాలను ఎప్పటికప్పుడు ఎండ కట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఈ. చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. రాజశేఖర్ మాట్లాడుతూ విలువలు, విశ్వాసనీయత ఆధారంగా జర్నలిజం పరిరక్షణ కోసం కృషి చేయాలనీ కోరారు. ఫెడరేషన్ నాటి నుంచి నేటి వరకు జర్నలిస్టుల హక్కుల కోసం ఉద్యమిస్తున్నాదని , ఖమ్మం జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కార్యదర్శి కె. శ్రీనివాసరెడ్డి, కొత్తగూడెం జిల్లా దిశ రిపోర్టర్ సతీష్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు దాసరి వెంకటేశ్వరరావు, రాళ్ల బండి కృష్ణమూర్తి కొండ్రు వేణు, దమ్మాలపాటి వెంకన్న, సోమనపల్లి వెంకటేశ్వర్లు, నంది పాటి రమేష్, జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.



# ఏపీ మహిళలకు శుభవార్త.. మళ్లీ ఆ పథకం అమలు.. ప్రభుత్వం కీలక నిర్ణయం




ఏపీ,06 మే (క్రాంతి న్యూస్ ):ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. 2014-19 మధ్యకాలంలో టీడీపీ ప్రభుత్వంలో అమలు చేసిన మరో పథకాన్ని పునరుద్ధరించాలని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. 2014-19 సమయంలో నవజాత శిశువుల ఆరోగ్యం కోసం అప్పటి టీడీపీ ప్రభుత్వం బేబీ కిట్లు అందజేసింది. శిశువులకు అవసరమైన 11 రకాల వస్తువులతో ఈ బేబీ కిట్ అందించేవారు. అయితే 2019 ఎన్నికల్లో వైసీపీ గెలుపొంది అధికారంలోకి వచ్చిన తర్వాత బేబీ కిట్ పథకం అమలు ఆగిపోయింది. నవరత్నాల అమలుపై ఫోకస్ పెట్టిన వైసీపీ సర్కారు.. బేబీ కిట్ పథకాన్ని నిలిపివేసింది. అయితే బేబీ కిట్ పథకాన్ని పునరుద్ధరించాలని తాజాగా ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది.

బేబీ కిట్ పథకం.. నవజాత శిశువుల ఆరోగ్యం, సంరక్షణ కోసం రూపొందించారు. ఈ పథకం 2016లో ప్రారంభమైంది. బేబీ కిట్ పథకం ద్వారా నవజాత శిశువులకు అవసరమైన ప్రాథమిక వస్తువులను కిట్ రూపంలో ప్రభుత్వం అందిస్తుంది. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సహాయం చేయడం ఈ పథకం ముఖ్యోద్దేశం. నవజాత శిశువుల ఆరోగ్యాన్ని కాపాడటం, శిశు మరణాల రేటును తగ్గించడంతో పాటుగా ఆర్థికంగా ఇబ్బంది పడే కుటుంబాలకు శిశు సంరక్షణ సామాగ్రిని ఉచితంగా అందించడం దీని ఉద్దేశం. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహించడం కోసం ఈ బేబీ కిట్ పథకం తెచ్చారు.

బేబీ కిట్‌లో ఏమేం ఉంటాయంటే..

బేబీ కిట్‌లో దోమతెర, దుప్పటి, స్లీపింగ్ బెట్, యాంటీసెప్టిక్ లోషన్‌తో పాటుగా నాప్‌కిన్, డైపర్లు, షాంపూ వంటి 11 రకాల సామాగ్రి ఉంటుంది. ఈ కిట్‌లు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన తల్లులకు, ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే సమయంలో ఉచితంగా అందజేస్తారు. గతంలో ఈ పథకాన్ని ఎన్టీఆర్ బేబీ కిట్ పేరుతో అమలు చేశారు. రూ. 800 విలువైన వివిధ సామాగ్రి బేబీ కిట్ పేరుతో అందించారు. అయితే వైసీపీ హయాంలో ఈ పథకం నిలిచిపోయింది. అయితే నవజాత శిశువుల ఆరోగ్య సంరక్షణ, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలను ప్రోత్సహించడం కోసం ఏపీ ప్రభుత్వం బేబీ కిట్ పథకాన్ని పునరుద్ధరించనుంది. ఇందుకోసం తెలంగాణ, ఒడిశా, కర్ణాటక, తమిళనాడులో అమలవుతున్న ఈ తరహా పథకాలను అధికారులు ఇప్పటికే పరిశీలించారు.

# 'వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలి'..

## వైఎస్ షర్మిల సంచలన డిమాండ్




క్రాంతి న్యూస్: విశాఖ కార్మికుల పక్షాన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేపట్టిన దీక్ష నేటికి 1545 రోజుకు చేరుకుంది. ఈ క్రమంలో కార్మికుల పక్షాన మంగళవారం నిరాహార దీక్ష చేశామని వైఎస్ షర్మిల తెలిపారు. 2021 జనవరిలో ప్రైవేటీకరణ అంటూ నిర్ణయం తీసుకున్నారని.. దీంతో అప్పటి నుంచి ఉద్యమం కొనసాగుతూనే ఉందని ఆమె పేర్కొన్నారు. బీజేపీ హయంలోనే స్టీల్ ప్లాంట్‌కి కష్టాలు మొదలు అయ్యాయని విమర్శించారు. అదానీకి మేలు చేసేందుకు స్టీల్ ప్లాంట్‌ను చంపేస్తున్నారని వైఎస్ షర్మిల ఆరోపించారు.

విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు కాంగ్రెస్ హయంలో విశాఖ స్టీల్ ప్లాంట్ నెలకొల్పబడింది. గత 6 నెలలుగా కార్మికులను తొలగించే ప్రక్రియ సాగుతోంది. కాంగ్రెస్ హయంలో ప్లాంట్ లో 34 వేల మంది ఉద్యోగులు ఉండే వాళ్ళు.. ఈ 11 ఏళ్లలో కారణం లేకుండా ఉద్యోగులను తొలగించారని ఆమె మండిపడ్డారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను సైతం తొలగించడంతో.. ఇప్పుడు ప్లాంట్‌లో 20 వేల ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. ఈ మధ్య 15 వందల మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించారు.

స్టీల్ ప్లాంట్ లో తొలగించిన 2 వేల మందిని వెంటనే విధుల్లో తీసుకోవాలని ప్రధాని మోడీ నీ, సీఎం చంద్రబాబు ను, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ఆమె డిమాండ్ చేశారు. ఇంకో 3 వేల మందిని తొలగించాలని కుట్ర చేస్తున్నారు. ఆ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆమె కోరారు. స్టీల్ ప్లాంట్‌ను సొంత గనులు ఇవ్వాలి. స్టీల్ ప్లాంట్ ను %బూూ×ూ% లో విలీనం చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో కార్మికులు ఇంత అవస్థలు పడుతుంటే.. మీది గుండెనా? బండనా? అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల(మే) 20 నుంచి తలపెట్టిన సమ్మెకు కాంగ్రెస్ మద్దతిస్తుందని తెలిపారు. కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోకపోతే 21వ తేదీన ఇదే స్టీల్ ప్లాంట్ వద్ద ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని వైఎస్ షర్మిల హెచ్చరించారు.

# దేవాదాయ శాఖలో ఉద్యోగాల భర్తీకి సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్




అమరావతి ,06 మే (క్రాంతి న్యూస్ ):దేవాదాయ శాఖలో 137 ఉద్యోగాల భర్తీకి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. డిప్యూటీ కమిషనర్ సహా గ్రేడ్ 1, గ్రేడ్ 3 ఈవో పోస్టుల ఖాళీలను భర్తీ చేయాలని పేర్కొన్నారు. ఇక, మరో 200 వైదిక సిబ్బంది కొలువుల నియామకాలకు సైతం అంగీకారం లభించింది. కొత్తగా 16 ఆలయాల్లో నిత్యాన్నదాన పథకం అమలు చేస్తున్నారు. దీంతో 23 ప్రధాన ఆలయాలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయండి అని సీఎం సూచించారు.అయితే, ఆగమశాస్త్రం ప్రకారమే ఆలయాల అభివృద్ధి పనులు చేపట్టాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలి అని సూచించారు. దేవాలయ భూముల్లో శాఖాహార హొటళ్లకు మాత్రమే అనుమతి ఇవ్వాలని తెలిపారు. దేవాదాయ శాఖపై సమీక్షలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

# కొత్త రేషన్ కార్డులపై ఏపీ సర్కార్ గుడ్ న్యూస్..




క్రాంతి న్యూస్: రేషన్ కార్డులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి సరెండర్ చేసేందుకు అవకాశం ఉంది అని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. వేరే ప్రాంతానికి వలస వెళితే రేషన్ కార్డులను సరెండర్ చేయొచ్చని సూచించారు. ఇక, కొత్త రేషన్ కార్డులని స్మార్ట్ కార్డు తరహాలో ఇస్తున్నాం అని తేల్చి చెప్పారు. కొత్త డిజైన్ చేసి రేషన్ కార్డు ఇస్తున్నాం.. కొత్త రేషన్ కార్డులో క్యూ ఆర్ కోడ్ ప్రధానం కానుంది.. క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే వివరాలు అన్ని అందుబాటులో ఉంటాయని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

అయితే, గ్రామ వార్డ్ సచివాలయంలో కొత్త రేషన్ కార్డు కోసం వివరాలు నమోదు చేసుకోవాలి అని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల చెప్పారు. జూన్ లో అందరికి కొత్త రేషన్ కార్డులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అలాగే, రాష్ట్రంలో అకాల వర్షాలతో నష్టపోయిన పంట వివరాలు రేపు మాధాహ్నం వరకు వస్తాయని పేర్కొన్నారు. ఇక, రేపు సీఎం చంద్రబాబు దగ్గర పంట నష్టంపై సమీక్ష సమావేశం జరగనుంది.. తడిసిన ధాన్యం ఖచ్చితంగా కొనుగోలు చేసేలా ఆదేశాలు ఇచ్చాం.. దీపం 2 పథకంలో కోటి 50 లక్షల 19 వేల 303 గ్యాస్ సిలండర్లు ఇప్పటి వరకు కూటమి ప్రభుత్వం అందించిందన్నారు. దీంతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ స్కూళ్లల్లో సన్న బియ్యంతో భోజనం పెట్టెలా ఏర్పాట్లు చేస్తున్నామని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

# ఇక నుంచి ప్రతీ ఏటా విద్యాకుసుమాలకు అభినందన.. హెూంమంత్రి వంగలపూడి అనిత



క్రాంతి న్యూస్: విద్యాకుసుమాలకు అభినందన కార్యక్రమాన్ని ప్రతీ ఏడాది నిర్వహిస్తామని ఏపీ హెూంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. హెూంమంత్రి అనిత తన నియోజకవర్గంలోని గవర్నమెంట్ స్కూళ్లలో పదవ తరగతి చదివి ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సహకాలు ఇచ్చేందుకు విద్యాకుసుమాలకు అభినందన అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు.అయితే మంగళవారం నక్కలపల్లి లో ఏర్పాటు చేసిన విద్యాకుసుమాలకు అభినందన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె.. పాయకరావు పేట నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాల్లో చదివి పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన 101 మంది విద్యార్థులకు రూ. 5 వేలు నగదు ప్రోత్సాహకంతో పాటు జ్ఞాపికను అందజేశారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేసి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అనిత మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ పారదర్శక పాలనలో ప్రభుత్వ పాఠశాలలు ప్రగతి వైపు పరుగులు తీస్తున్నాయని అన్నారు. అలాగే విద్యార్థులు కూడా చదువులో రాణిస్తూ బంగారు భవితకు బాటలు వేసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ముఖాముఖిలో విద్యార్థులు వెల్లడించిన అభిప్రాయాలు వారి నిబద్ధతకు, స్పష్టమైన దూరదృష్టికి నిదర్శనంగా ఉన్నాయని చెప్పారు. ఇకపై ప్రతి ఏటా విద్యా కుసుమాలకు అభినందన కార్యక్రమం నిర్వహిస్తామని హెూంమంత్రి అనిత వెల్లడించారు.

# చంద్రబాబు పాలన చేనేతలకు స్వర్ణయుగం లాంటిది..



క్రాంతి న్యూస్: సీఎం చంద్రబాబు పాలన చేనేతలకు స్వర్ణయుగం లాంటింది మంత్రి సవిత తెలిపారు. 200ల యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. ప్రతి నెలా చేనేత ఎగ్జిబిషన్ లు పెడుతున్నాం.. చేనేతలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తున్నాం.. చేనేతలకు లేటెస్ట్ డిజైన్ సెంటర్లను ఏర్పాటు చేసి మొబైల్ షాప్స్ ను పెంచుతాం.. 90 శాతం సబ్సిడీతో ఫ్రేమ్స్, ఇతర పరికరాలను అందిస్తామని చెప్పుకొచ్చింది. ఈ నెలాఖరికి క్రిఫ్ట్ ఫండ్ ను ఏర్పాటు చేస్తాం.. ఎమ్మిగనూరు టెక్స్ టైల్స్ పార్క్ ను అభివృద్ధి చేసి రానున్న రోజుల్లో చంద్రబాబుతోనే ప్రారంభిస్తామని మంత్రి సవిత వెల్లడించింది.

ఇక, రాష్ట్రంలో 1000 ఎకరాల ల్యాండ్ ఉంటే రిలయన్స్ 65 వేల కోట్ల రూపాయలతో సీబీజీ ప్లాంట్ పెట్టేందుకు సిద్ధంగా ఉంది అని మంత్రి సవిత తెలిపారు. ఏపీఐఐసీ ద్వారా 7 కోట్ల రూపాయలతో టెక్స్ టైల్ పార్క్ ను మొదటి దశలో 20 ఎకరాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం అని తేల్చి చెప్పారు. ఈ పనులు 3 నెలల్లో పూర్తి చేస్తాం అన్నారు. అలాగే, 20 లక్షల ఉద్యోగలు ఇవ్వాలనే లక్ష్యంతోనే నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులను పెడుతున్నామన్నారు.

# హైదరాబాద్ శాస్త్రవేత్తల అద్భుతం.. కరువును తట్టుకునే వరి వంగడం.. తక్కువ కాలంలోనే అధిక దిగుబడి..



క్రాంతి న్యూస్: భారతీయుల ప్రధాన ఆహారం అన్నం. ఇక తెలంగాణ వరి ఉత్పత్తిలో దేశంలోనే టాప్‌లోనే ఉంది. అయితే వరి పండించడం అంటే.. అంత ఈజీ కాదు. నెలల పాటు అన్నదాతలు ఎంతో శ్రమించి వరి సాగు చేస్తారు. ఇక మన అదృష్టం బాగా లేకపోతే కరువు, అతివృష్టి వంటివి సంభవిస్తే.. తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ఈ క్రమంలో హైదరాబాద్ శాస్త్రవేత్తలు అన్నదాతలకు శుభవార్త చెప్పారు. కరువును తట్టుకుని.. సుమారు 30 శాతం అధిక దిగుబడిని ఇచ్చే వరి రకాలను అభివృద్ధి చేశారు. ఇవి ప్రపంచంలోనే తొలి జన్యు సవరణ వరి రకాలు. ఆ వివరాలు..

ప్రపంచంలోనే మొదటి జన్యు సవరణ వరి రకాలను భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఎఆర్) శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. వాతావరణ మార్పుల వల్ల పెరుగుతున్న భూతాపాన్ని తట్టుకోవడమే కాక.. సాధారణం కన్నా 30 శాతం అధిక దిగుబడిని ఇస్తాయి అని తెలిపారు. క్రిస్పర్-కాస్9 అనే సరికొత్త జీనోమ్‌ద-ఎడిటింగ్(జీఈ) టెక్నాలజీని ఉపయోగించి అభివృద్ధి చేసిన రెండు వరి వంగడాలను కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆదివారం ఆవిష్కరించారు.

భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఎఆర్)కి చెందిన పూసాలోని భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఐఎఆర్ఐ) పూసా రైస్ డీఎస్‌టీ1 అనే రకాన్ని అభివృద్ధి చేసింది. ఇది కరువును, చౌడును తట్టుకొని అధిక దిగుబడినిస్తుంది. అలానే హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని భారతీయ వరి పరిశోధనా సంస్థ (ఐఐఆర్ఆర్) పరిశోధకులు అభివృద్ధి చేసిన డీఆర్ఆర్ ధన్ 100 (కమల) అనే వరి వంగడం కూడా కరువును తట్టుకుని.. తక్కువ కాలంలోనే అధిక దిగుబడినిస్తుంది.

డీఆర్ఆర్ ధన్ 100

దేశంలోనే అత్యంత ప్రజాదరణ పొంది, విస్తారంగా సాగవుతున్న సాంబ మసూరి (బీపీటీ-5204) వంగడానికి జన్యుసవరణ చేసి 'డీఆర్ఆర్ ధన్ 100 (కమల)' రకాన్ని అభివృద్ధి చేశారు. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని భారతీయ వరి పరిశోధనా సంస్థ (ఐఐఆర్ఆర్) పరిశోధకులు దీన్ని రూపొందించారు. ఇది 30 శాతం అధిక దిగుబడిని ఇస్తుంది. 20 రోజులు ముందే కోతకు వస్తుంది.

'క్రిస్పర్'ను ఉపయోగించి సాంబ మసూరిలోని సైటోకినిన్ ఆక్సిడేస్ జన్యువుకు తగిన విధంగా సవరణ చేశారు. ఫలితంగా ధాన్యం దిగుబడిలో 19 శాతం పెరుగుదల, 20 రోజుల వరకు ముందస్తు పరిపక్వతకు వస్తుంది. అంతేకాక ఈ వరి రకం బలమైన కాండాలను కలిగి.. కరువును తట్టుకుంటుంది. తక్కువ పోషకాలతో కూడా బాగా పెరిగి అధిక ఉత్పత్తి లక్షణాలతో 'డీఆర్ఆర్ ధన్ 100 (కమల)' రకాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు.

డాక్టర్ సతేంద్ర కుమార్ మంగ్రౌతియా మాట్లాడుతూ.. ఈ రకాన్ని అభివృద్ధి చేయడానికి దాదాపు మూడు సంవత్సరాలు పట్టింది. ఇందులో రెండు సంవత్సరాలు వివిధ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరీక్షలు నిర్వహించాము.ప్రస్తుతం మావద్ద ఈ రకానికి సంబంధించిన మూల విత్తనాలు ఉన్నాయి. విత్తనాల విడుదలకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నాము అని చెప్పుకొచ్చారు.

# కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయండి

**లక్షలాదిగా వచ్చే భక్తులకు సకల ఏర్పాట్లు చేయాలి**

**రవాణా, పారిశుద్ధ్యం, భద్రతా, వైద్యం, ప్రచార చర్యలు పక్కాగా ఉండాలి**

**గతంలో సమ్మక్క - సారక్క ఇతర దైవ కార్యాల అనుభవాలతో ఏర్పాట్లు చేయాలి**

**చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులకు ఎటువంటి ఇబ్బందులు రావొద్దు**

**పెండింగ్ ఇంజినీరింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**

**అధికార యంత్రాంగానికి రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబు ఆదేశం**

**సమీక్షా సమావేశంలో పాల్గొన్న సీఎస్, డీజీపీ, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే**

హైదరాబాద్,06 మే (క్రాంతి న్యూస్ ):భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ప్రవహించే "అంతర్వాహిని" సరస్వతీ నదీ పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా యంత్రాంగానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐటీ, పరిశ్రమలు, చేనేత శాఖ శాఖల మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు.

మంగళవారం మంత్రి సురేఖ ఆధ్వర్యంలో కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలపై డా బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో దేవాదాయశాఖ మంత్రి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అత్యంత పవిత్రమైన ఈ త్రివేణి సంగమ పుష్కరాల కు మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తులు వస్తారని తెలిపారు. సరస్వతీ నది పుష్కరాలు బృహస్పతి మిథున రాశి ( మిథునరాశి )లోకి ప్రవేశించినప్పటి నుండి 12 రోజుల పాటు జరుగుతాయని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో వచ్చిన పుష్కరాలు తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడిన తరువాత వచ్చాయని అన్నారు. 2025 మే 14న రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించే సమయంలో పుష్కరకాలం ప్రారంభమవుతాయని, అప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తి కావాలని స్పష్టం చేశారు. మరుసటి రోజు సూర్యోదయం నుంచి భక్తులు పుష్కర పుణ్యస్నానాలు ఆచరిస్తారని తెలిపారు. ఈ పుష్కరాల నిర్వహణ కోసం ప్రభుత్వం చేపట్టిన ఏర్పాట్ల వివరాలు భక్తులకు సమగ్రంగా తెలిపేందుకు కాళేశ్వరం సరస్వతి పుష్కరాల వెబ్ పోర్టల్, మొబైల్ యాప్‌ను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల ప్రారంభించారు. సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులు, యాత్రికులకు సంబంధించిన వివరాలు తెలిపేందుకు వాటిని ప్రారంభించినట్టు మంత్రి కొండా సురేఖ తెలిపారు. 'సరస్వతీ పుష్కరాలు' పండుగకు స్నాన ఘాట్ల విస్తరణతో సహా వివిధ అభివృద్ధి పనులను విస్తృతం గా చేపట్టినట్లు మంత్రులు తెలిపారు. చిన్న చిన్న పనులు పెండింగ్ లో ఉన్నాయని... అవి కూడా పుష్కరాలు ప్రారంభం అయ్యేలోగా పూర్తి చేయాలని మంత్రులు ఆదేశించారు.



ఈ పుష్కరాలు విజయవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చాలా క్రియాశీలకంగా పని చేస్తుందన్నారు. సమ్మక్క సారక్క జాతర, కొమురవెల్లి కల్యాణం, భద్రాచలం కల్యాణం మాదిరి ఈ పుష్కరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించుటకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. చలువ పందిళ్లు, టెంట్‌లు, శాశ్వత మరుగుదొడ్లు ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు వివరించారు. కాళేశ్వరంకు సంబంధించిన వివరాలన్నీ వెబ్ సైట్, యాప్ ద్వారా తెలియ జేయాలన్నారు. ఆర్టీసీ బస్సులను విస్తృతంగా నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక అమలు చేసిన ఉచిత బస్సు పథకం ద్వారా దేవాదాయ శాఖకు ఆదాయం చేకూరిందని, మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాలకు వస్తున్నట్టు మంత్రి కొండా సురేఖ వివరించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని మంత్రి సురేఖ సూచించారు. 'ఉత్తరాన ప్రయాగ వద్ద, దక్షిణ భారతంలో కేవలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో మాత్రమే సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని మంత్రి కొండా తెలిపారు. పవిత్ర సరస్వతీ పుష్కర స్నానం చేసిన వారికి సమస్త పాపములు తొలగిపోతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వాసిస్తారని ఆమె తెలిపారు.

పీఠాధిపతులో పవిత్ర పుష్కర స్నానం

సరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు ఒక పీఠాధిపతి ఈ పుష్కర స్నానం చేయనున్నట్టు మంత్రి కొండా తెలిపారు. పుష్కర ప్రారంభం మే 15, 16వ తేదీన శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠం, రంగంపేట, మెదక్ నుంచి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామిలు పాల్గొని సరస్వతి పుష్కరాలను ప్రారంభిస్తారన్నారు.



ఈ సమీక్షా సమావేశంలో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, సీఎస్ రామకృష్ణరావు, డీజీపీ జితేందర్, దేవాదాయ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఆర్ అండ్ బీ ప్రిన్స్ పల్ సెక్రటరీ వికాస్ రాజ్, పంచాయతి రాజ్ గ్రామీణాభివృద్ధి సెక్రటరీ లోకేష్. కుమార్,

సెర్ఫ్ సీఈఓ దివ్యా దేవరాజన్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకటరావు, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే ఇతర శాఖల ఉన్నతాధికారులు, ఆలయ ఈఓ మహేశ్, ఆలయ ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చింది

**బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



హుస్నాబాద్ ,06 మే (క్రాంతి న్యూస్ ):తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎన్ని డబుల్ బెడ్ రూం లు ఇచ్చారని బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం మొదటి ఏడాదిలోనే ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా కొనసాగుతుంది.ఇళ్ల ఎంపిక ఏ పార్టీ జోక్యం ఉండదని ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం అవినీతి కి తావులేకుండా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం ఎంపిక చేసిన లిస్ట్ గ్రామాల్లో ప్రదర్శించబడుతుంది అభ్యంతరాలు ఉంటే గ్రామాల్లో చెప్పండి ఇందిరమ్మ ఇళ్లు అనర్హులకు ఇచ్చినట్లయితే కఠిన చర్యలు తప్పవు.ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లు వస్తున్నాయి.

రెండవ ఏడాది కి సంబంధించి 3500 ఇల్లు ఇస్తున్నాం రెండు నెలల్లో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ ప్రారంభం అవుతుంది.

డబుల్ బెడ్ రూం ఇవ్వని వారు ఇందిరమ్మ ఇళ్ల మాట్లాడే అర్హత లేదు నియోజకవర్గానికి కనీసం 200 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వని వారు కూడా మాట్లాడడం పొరపాటు

మేము సంవత్సరానికి 3500 చొప్పున ఇస్తున్నాం వచ్చే రెండు నెలల్లో మరో విడత 3500 ఇళ్ల ఎంపిక జరుగుతుంది అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# అక్రమార్కులకు శిక్షలు పడితేనే మిగతా వారిలో భయం పుడుతుంది: లక్ష్మీనారాయణ



హైదరాబాద్,06 మే (క్రాంతి న్యూస్ ): అనంతపురం జిల్లా ఓబుళాపురం అక్రమ మైనింగ్ (ఓఎంసీ) కేసులో హైదరాబాద్ సీబీఐ కోర్టు ఇచ్చిన తుది తీర్పుపై సీబీఐ పూర్వ జేడీ వీవీ లక్ష్మీనారాయణ స్పందించారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడిన వారికి శిక్షలు పడితేనే మిగతా వారిలో భయం కలుగుతుందన్నారు. ఈ తరహా ఘటనల్లో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన ఓఎంసీ కేసు దర్యాప్తు సమయంలో తనకు ఎదురైన కొన్ని అనుభవాలను సైతం పంచుకున్నారు. ఈ మేరకు ఓ ప్రముఖ ఛానెల్ తో మాట్లాడుతూ మాట్లాడుతూ.. "మైనింగ్ లీజు ఇవ్వడానికి చాలా ప్రొసీజర్ ఉంటుంది. ఈ కేసులో మొదటి నుంచి పక్షపాతం కనిపించింది. లీజు నిబంధనలను కూడా తప్పుగా అన్వయించారు. ఒకే రోజు వచ్చిన దరఖాస్తులనే పరిగణనలోకి తీసుకున్నారు. ఈ గనులు క్యాప్టివ్ ప్రధానంగా ఇచ్చేవి. తర్వాత క్రమంలో క్యాప్టివ్‌ను తొలగించారు. ఒక గని నుంచి తవ్విన ఖనిజాన్ని మరో గని నుంచి తవ్వినట్లు చూపారు. ఈ కేసులో అక్రమాల నిరూపణ కోసం శాటిలైట్ చిత్రాలు వాడాం. దర్యాప్తులో ఎన్ఆర్ఎస్‌సీ, సింగరేణి సంస్థల సాయం తీసుకున్నాం" అని తెలిపారు.

ఐటీ అధికారుల వేషంలో వెళ్లి గాలిని అరెస్టు చేశాం..

"అక్రమాల నిరూపణ కోసం చాలా ఇబ్బందులు పడ్డాం. ఆధారాలు సంపాదించడం సవాళ్లతో కూడిన పని. జనార్దన్ రెడ్డి అరెస్టు సమయంలో చాలా గోప్యత పాటించాం. ఐటీ అధికారుల వేషంలో వెళ్లి ఆయన్ను అరెస్టు చేశాం. రూ.840 కోట్ల విలువైన ఖనిజాన్ని అక్రమంగా తరలించారు. మేం రంగంలోకి దిగేటప్పటికి అక్రమ రవాణా పూర్తయింది. జరిగిపోయిన అక్రమాలను నిరూపించాల్సి వచ్చింది. ఖనిజం తవ్వకాలపై అమెరికా నుంచి మ్యాపులు సాధించాం. ఖనిజం తవ్వకాలపై మ్యాపులను కోర్టు ముందుంచాం. అక్రమాలకు శిక్ష పడితే మిగతా వారిలో భయం కలుగుతుంది. శిక్షలు పడకపోతే భూగర్భ సంపదను విచ్చలవిడిగా దోచేసే ప్రమాదం ఉంది. నిందితులకు కస్టడీ ఇవ్వడానికే రెండు రోజుల వాదనలు జరిగాయి. కేసు సమాచారం తీసుకోవడానికి పోలీసులు సిద్ధంగా ఉంటే ప్రజలు వస్తారు. కీలక సమాచారం అందాక మేం ఈ కేసును ముందుకు తీసుకెళ్లగలిగాం" అని వివరించారు.

ఓఎంసీ కేసును కేస్ స్టడీగా చూడొచ్చు

"త్వరలో ఈడీ దర్యాప్తు కూడా కొనసాగవచ్చు. సీబీఐ కోర్టు తీర్పుపై కొందరు హైకోర్టుకు వెళ్లవచ్చు. ఇలాంటి ఘటనల్లో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాలి. విచారణ సుదీర్ఘంగా సాగితే అనేక మార్పులు వస్తాయి. ఇలాంటి కేసుల్లో సాక్షులు మాట మార్చవచ్చు. చట్టాన్ని ఉపయోగించుకొని బాగా జాప్యం చేస్తారు. దర్యాప్తు చేసిన అధికారుల వల్ల కేసులకు సత్వర పరిష్కారం లభిస్తుంది. ఆర్థిక నేరాల అంశంలో ఓఎంసీ కేసును కేస్ స్టడీగా చూడొచ్చు. ఆర్థిక నేరాలు ఎక్కువగా నాలుగు గదుల మధ్య జరుగుతాయి. ఆర్థిక నేరాల విషయంలో ఆధారాలు సేకరించడం కష్టమైన పని. వ్యవస్థలను ప్రభావితం చేసేందుకు చాలా మంది ప్రయత్నించారు. కేసు దర్యాప్తులో అనేకమంది అధికారులు ఉంటారు. సాక్ష్యాల సేకరణ, దాన్ని కోర్టులో నిరూపించడం సవాల్. దర్యాప్తు చేసిన అధికారులు పోస్టులు మారుతారు.. అందుకే జాప్యం. ఇలాంటి కేసుల విచారణ త్వరగా పూర్తి చేసేలా చూడాలి" అన్నారు.

# విద్యుత్ షాక్ తో యువకుడి దుర్మరణం



హుస్నాబాద్ ,06 మే (క్రాంతి న్యూస్ ):సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని హనుమాన్ నగర్ వీధిలో సోమవారం రాత్రి సమయంలో విద్యుత్ షాక్ తో ఉల్లంగుల శివ18 సంవత్సరములు మరణించినాడు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం హుస్నాబాద్ పట్టణంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది దీంతో హనుమాన్ నగర్ కాలనీలో విద్యుత్ వైర్లు తెగిపోవడంతో విద్యుత్ వైర్లు ఉల్లంగుల కొమరయ్య ఇంటి బాత్రూం డోర్ పై పడగా కొమురయ్య కుమారుడు శివ రాత్రి సమయంలో బాత్రూంకు వెళ్లగా డోర్ తీయడంతో విద్యుత్ షాక్ కు గురై ఆక్కడకక్కడే చనిపోయాడు. దీంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం శివ తల్లిదండ్రుల బాధ తీవ్ర విషాదకరమైంది. కరెంటు వైర్లు తెగిన విషయాన్ని కుటుంబ సభ్యులు గమనించలేదు శివ బాత్రూంకి వెళ్తానని చెప్పి ఒక్కసారిగా డోర్ తీయడంతో కరెంట్ షాక్ వచ్చిందని తను వెంటనే వెళ్లి చూడగా తనకు కూడా విద్యుత్ షాట్ రావడంతో తను వెంటనే పక్కకు జరిగానని అప్పటికే తన కుమారుడు కిందపడి కొట్టుకొని చనిపోవడం జరిగిందని తన తల్లిరోదిస్తూ తెలిపింది.పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం పంపించారు. నిరుపేద కుటుంబం చెందిన శివ చనిపోవడంతో తన కుటుంబం రోడ్డున పడిందని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.



వికారాబాద్ ,06 మే (క్రాంతి న్యూస్ ):మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో ఇంటర్ కంట్రీ (ఇటలీ) తల్లి తండ్రులకు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని వికారాబాద్ శిశుగృహలో పెరుగుతున్న ఎనిమిది సంవత్సరాల అబ్బాయిని ఇటలీకు చెందిన దంపతులకు దత్తత ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, చట్టపరంగా కాకుండా చట్టానికి వ్యతిరేకంగా పిల్లలను తీసుకుంటే చట్టరీత్య నేరమని, పిల్లలను దత్తత తీసుకోవాలంటే జిల్లా సంక్షేమ శాఖ పరిధిలోని శిశు గృహ వికారాబాద్ లో సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. దత్తత స్వీకరణలో భాగంగా జిల్లా సంక్షేమ అధికారిని జయసుధ, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ వెంకటేశం , బిఆర్బి కోఆర్డినేటర్ కాంతారావు, డిసిపిఓ శ్రీకాంత్ , శిశు గృహ మేనేజర్ శోభారాణి పాల్గొన్నారు.

## బ్రెయిన్ షార్ప్ గా యాక్టివ్ గా ఉండాలంటే.. ఇవి పాటించాల్సిందే

హెల్త్ న్యూస్ ,06 మే (క్రాంతి న్యూస్ ):రోజూ ఒకే రకమైన పనులు చేస్తూ ఉండటం వల్ల మెదడుకు పెద్దగా పని ఉండదు. కొత్త విషయాలు నేర్చుకునే అలవాటు చేసుకోవడం, ఆలోచించాల్సిన పనులు చేయడం ద్వారా మెదడు కొత్త మార్గాలను అభివృద్ధి చేసుకుంటుంది. ఒక కొత్త స్కిల్, సంగీత సాధన లేదా భాష అభ్యాసం చేయడం మెదడుకు కొత్త శక్తిని ఇస్తుంది. రోజుకి కనీసం అరగంటైనా నడక, వ్యాయామం, జాగింగ్ లాంటి శారీరక కదలికలు చేయడం వల్ల మెదడులోకి ఆక్సిజన్ ప్రవాహం మెరుగవుతుంది. ఇది మెదడు కణాలు ఉత్తేజితంగా ఉండటానికి తోడ్పడుతుంది. శారీరకంగా చురుగ్గా ఉండటం మానసిక దృఢతను పెంచుతుంది.



ప్రతి రోజు కుటుంబసభ్యులతో, స్నేహితులతో లేదా పరిచయాలతో సంభాషణలో ఉండటం వల్ల మనస్సు ఒత్తిడిని తగ్గించుకుంటుంది. ఈ రకమైన సామాజిక అనుబంధాలు మెదడులో సంతోషకరమైన రసాయనాలను ఉత్పత్తి చేస్తాయి. ఒంటరితనం మనసుపై నెగటివ్ ప్రభావాన్ని చూపించి మానసికంగా బాధను కలిగించే అవకాశముంది.

రోజూ ఆకుకూరలు, పండ్లు, విత్తనాలు, గింజలు, తృణధాన్యాలు తీసుకోవడం ద్వారా మెదడుకు అవసరమైన పోషకాలు అందుతాయి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్ B గ్రూప్, యాంటీ ఆక్సిడెంట్లు మెదడు రక్షణకు కీలక పాత్ర పోషిస్తాయి.

ప్రతిరోజూ ఒకే సమయంలో నిద్రపోయే అలవాటు చేసుకోవడం ద్వారా మెదడుకు పూర్తిగా విశ్రాంతి లభిస్తుంది. సరైన నిద్ర ద్వారా మెదడు రోజంతా జరిగిన విషయాలను గుర్తుంచుకునే విధంగా ప్రాసెస్ చేస్తుంది. ఇది జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది.

బ్రెయిన్ గేమ్స్ అనేవి మెదడును ఉత్తేజపరిచే మంచి మార్గాలు. సుడోకు, క్రాస్వర్డ్, చెస్, పజిల్ గేమ్స్ వంటి ఆటలు మెదడును పని చేయిస్తాయి. ఇవి ఆలోచనా నైపుణ్యాన్ని పెంపొందించడంలో ఉపయోగపడతాయి.

రోజులో కొన్ని నిమిషాలు ధ్యానానికి కేటాయించడం, ప్రకృతిలో కొంత సమయం గడపడం, డైరీ రాయడం వంటి అలవాట్లు మనస్సును ప్రశాంతంగా ఉంచుతాయి. ఈ విధమైన అలవాట్ల వల్ల ఒత్తిడిని తగ్గించుకోవచ్చు, ఫోకస్ మెరుగవుతుంది.

ఏదైనా చిన్న నిర్దిష్టమైన లక్ష్యాన్ని నిర్ణయించి దానిని సాధించేందుకు నిరంతర కృషి చేయడం ద్వారా మన మెదడు సంకల్పాన్ని పెంపొందించుకుంటుంది. లక్ష్యం వైపు దృష్టిని కేంద్రీకరించడం మెదడును మరింత సమర్థవంతంగా పని చేసేలా చేస్తుంది. ఈ మార్గాలను అనుసరించడం ద్వారా మన మెదడును మానసికంగా ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

## రాగి బూరెలు తింటే ఆరోగ్యానికి మంచిదా

హెల్త్ న్యూస్ ,06 మే (క్రాంతి న్యూస్ ):రాగులు. రాగుల్లో శరీరానికి అవసరమైన పోషకాలు పుష్కలంగా వుంటాయి. వీటిని ఆహారంలో భాగంగా చేసుకుంటే ఎన్నో అనారోగ్య సమస్యలను దూరం చేయడంతో పాటు శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. రాగులు తింటుంటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము.



రాగులు అధిక రక్తపోటు నివారణిగా దోహదపడుతాయి.

ఆకలి తగ్గించి బరువు నియంత్రణలో పెడుతాయి.

ఎముకల బలానికి ఎంతో మేలు చేస్తాయి.కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గించుకునేందుకు రాగులు తింటుండాలి. రక్తహీనత సమస్య అయిన ఎనీమియా రాకుండా మేలు చేస్తాయి.చక్కెర స్థాయిలు నియంత్రించడంలో రాగులు సహాయపడతాయి.వృద్ధాప్యంను త్వరగా రాకుండా వుండాలంటే రాగులుని ఆహారంలో భాగం చేసుకోవాలి.కాలేయ సమస్యలు, గుండె బలహీనత, ఉబ్బసం వ్యాధులను రాగులు అడ్డుకుంటాయి.శరీరానికి అవసరమైన బలం, శక్తి వీటితో లభిస్తుంది.

## శరీరంలో రక్తం తగ్గితే రెగ్యులర్‌గా కనిపించే లక్షణాలు

హెల్త్ న్యూస్ ,06 మే (క్రాంతి న్యూస్ ): ఈ రోజుల్లో చాలా మంది రక్తహీనత సమస్యతో బాధపడుతున్నారు. ముఖ్యంగా మహిళల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. శరీరంలో చాలినంత బ్లడ్ కౌంట్ లేకపోతే... అది.. రక్తహీనత (ఎనీమియా)కు దారితీసే ప్రమాదం ఉంది. దేహంలో తగినంత ఐరన్ లేకపోవడం, విటమిన్ లోపం కూడా రక్తహీనతకు ప్రధాన కారణాలు. దేశంలోప్రస్తుతం ఎనీమియా కేసులు నానాటికి పెరుగుతూనే ఉన్నాయి. సరైన పోషకాహారం లేకపోవడమే రక్తహీనతకు దారితీస్తాయి. చిన్నపిల్లల్లో కూడా ఈ సమస్య పెరుగుతోంది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, రక్తహీనత ప్రపంచవ్యాప్తంగా ఒక ప్రధాన ఆరోగ్య సమస్య. దానిని సకాలంలో గుర్తించి చికిత్స చేయడం చాలా ముఖ్యం. శరీరంలో ఎర్ర రక్త కణాల లోపం వల్ల రక్తహీనత వస్తుంది. ఈ కణాలు ఊపిరితిత్తుల నుంచి ఆక్సిజన్‌ను తీసుకొని శరీరంలోని మిగిలిన భాగాలకు అందిస్తాయి. వాటి సంఖ్య తగ్గినప్పుడు (లో బ్లడ్ కౌంట్), శరీర భాగాలకు తగినంత ఆక్సిజన్ అందదు. దీని కారణంగా అనేక రకాల సమస్యలు మొదలవుతాయి.





శరీరంలో తగినంత రక్తం లేకపోతే కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. ఆ లక్షణాలేంటో తెలుసుకుందాం.

**అలసట, బలహీనత**

ఇది రక్తహీనత యొక్క అత్యంత సాధారణ లక్షణం. ఏ కారణం, శారీరక శ్రమ లేకుండా అన్ని సమయాల్లో అలసిపోయినట్లు అనిపిస్తే అది రక్తహీనతకు సంకేతం కావచ్చు. రోజువారీ పనులు చేయడంలో ఇబ్బంది, చిన్న చిన్న పనులకే ఆయాసం, అలసట వస్తుంటే అది రక్తహీనతకు సంకేతం కావచ్చు. ఈ లక్షణాలు రెగ్యులర్‌గా కనిపిస్తే వైద్యుణ్ని సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకోవడం మంచిది.

**చర్మం తెల్లబడటం**

రక్తహీనతకు ప్రధాన కారణం శరీరంలో తగినంత ఐరన్ లేకపోవడం. ఐరన్ లోపం వల్ల చర్మం రంగు మారుతుంది. రక్తం లేకపోవడం వల్ల ముఖం తెల్లగా మారుతుంది. అంటే పాలిపోయే ప్రమాదముంది. ముఖం తెల్లగా ఉంటే ఈ లక్షణాన్ని లైట్ తీసుకోవద్దు. వెంటనే వైద్యుణ్ని సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకోవాలి.

**శ్వాస ఆడకపోవడం, వేగంగా గుండె కొట్టుకోవడం**

శరీరంలో ఆక్సిజన్ కొరత ఉన్నప్పుడు ఈ లక్షణం కనిపిస్తుంది. ఆక్సిజన్ అన్ని అవయవాలకు చేరేలా గుండె కష్టపడి పనిచేయాల్సి వస్తుంది. ముఖ్యంగా కొద్దిగా నడిచేటప్పుడు లేదా మెట్లు ఎక్కేటప్పుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, వేగవంతమైన హృదయ స్పందనకు కారణమవుతుంది. రక్తం ద్వారానే ఆక్సిజన్ గుండెకు చేరుతుంది. రక్తహీనత సమస్య ఉంటే ఈ లక్షణం కనిపిస్తుంది. ఈ సంకేతం ఇవ్వగానే అలర్ట్ అయి తగిన పరీక్షలు చేయించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

**తలనొప్పి, తల తిరగడం**

మెదడు సరిగ్గా పనిచేయడానికి తగినంత ఆక్సిజన్ అవసరం. రక్తహీనత వల్ల తలనొప్పి, తలతిరగడం, ఏకాగ్రత కష్టతరం కావచ్చు. మీకు పదే పదే ఎటువంటి కారణం లేకుండా తలనొప్పి రావడం, తలతిరగడం లాంటివి జరుగుతూ ఉంటే అప్రమత్తం కావాలంటున్నారు నిపుణులు. ఈ లక్షణాల్ని లైట్ తీసుకుంటే భవిష్యత్తులో తీవ్రమైన పరిస్థితులకు దారితీయొచ్చు.

**చేతులు, కాళ్లు చల్లబడటం**

రక్తహీనత రక్త ప్రసరణను కూడా ప్రభావితం చేస్తుంది. దీని వల్ల చేతులు, కాళ్ళు ఎల్లప్పుడూ చల్లగా ఉంటాయి. ఎటువంటి కారణం లేకుండా మీ చేతులు, కాళ్లు, పాదాలు చల్లబడుతూ ఉంటే రక్తహీనతకు సంకేతం కావచ్చు. ఈ లక్షణం తరచుగా కనిపిస్తే వెంటనే అలర్ట్ అవ్వాలి. డాక్టర్‌ని సంప్రదించి తగిన వైద్య పరీక్షలు చేయించుకోవాలి.

**డబ్ల్యుహెచ్ఓ సలహా**

రక్తహీనతను తీవ్రంగా పరిగణించాలని డబ్ల్యుహెచ్ఓ చెబుతుంది. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించి రక్త పరీక్ష చేయించుకోండి. రక్తహీనతకు చికిత్స దాని కారణాన్ని బట్టి ఉంటుంది . ఐరన్ మాత్రలు, విటమిన్ సప్లిమెంట్లు లేదా తీవ్రమైన సందర్భాల్లో రక్త మార్పిడి వంటివి డాక్టర్ సజెస్ట్ చేయవచ్చు.

రక్తహీనతను నివారించడంలో సమతుల్య ఆహారం తీసుకోవడం కూడా చాలా ముఖ్యం. ఆహారంలో ఆకుకూరలు, బీన్స్, పప్పుధాన్యాలు, మాంసం, ఐరన్ అధికంగా ఉండే ఆహారాలను చేర్చుకోండి. నిమ్మకాయ, ఉసిరితో పాటు విటమిన్ సి అధికంగా ఉండే ఫుడ్స్‌ని భాగం చేసుకోండి.

గుర్తుంచుకోండి, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం మన బాధ్యత. శరీరం యొక్క ఈ ముఖ్యమైన సంకేతాలను గుర్తించడం ద్వారా, డబ్ల్యుహెచ్ఓ సలహాలను పాటించడం ద్వారా, రక్తహీనతను నివారించడమే కాకుండా, అనేక తీవ్రమైన వ్యాధుల నుంచి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు.

# పియాస్ట్రిదే పైచేయి.. 1997 తర్వాత ఇదే తొలిసారి...



స్పోర్ట్స్ న్యూస్ ,06 మే (క్రాంతి న్యూస్ ): గత నాలుగేళ్లు ఫార్ములావన్ ప్రపంచ చాంపియన్‌షిప్ టైటిల్ సాధించిన రెడ్‌బుల్ జట్టు డ్రైవర్ మాక్స్ వెర్‌స్టాపెన్‌కు ఈ సీజన్‌లో తీవ్రమైన పోటీ ఎదురవుతోంది. క్వాలిఫయింగ్ సెషన్‌లో అదరగొడుతున్న వెర్‌స్టాపెన్‌ను ప్రధాన రేసులో మాత్రం మెక్‌లారెన్ డ్రైవర్లు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు.

ఫార్ములావన్ 2025 సీజన్‌లో భాగంగా జరిగిన ఆరో రేసు మయామి గ్రాండ్‌ప్రిలో మెక్‌లారెన్ జట్టు డ్రైవర్ ఆస్కార్ పియాస్ట్రి విజేతగా నిలిచాడు. నిర్ణీత 57 ల్యాప్‌ల రేసును పియాస్ట్రి అందరికంటే వేగంగా, అందరికంటే ముందుగా 1 గంట 28 నిమిషాల 51.587 సెకన్లలో పూర్తి చేసి ఈ సీజన్‌లో నాలుగో గెలుపును, వరుసగా మూడో విజయాన్ని అందుకున్నాడు.

రెండో స్థానంలో లాండో నోరిస్

మెక్‌లారెన్‌కే చెందిన లాండో నోరిస్ రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు. గత ఏడాది ఈ రేసులో విజేతగా నిలిచిన నోరిస్ ఈసారి 1 గంట 28 నిమిషాల 56.217 సెకన్లలో రేసును పూర్తి చేశాడు.

మెర్సిడెస్ డ్రైవర్ జార్జి రసెల్ మూడో స్థానాన్ని పొందగా... 'పోల్ పొజిషన్'తో రేసును ఆరంభించిన ప్రపంచ చాంపియన్ వెర్‌స్టాపెన్ నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నాడు.

నలుగురు డ్రైవర్లు లియామ్ లాసన్ (వీసా క్యాష్ రేసింగ్ బుల్స్), గాబ్రియెల్ బొర్టొలెటో (స్టేక్ టీమ్ కిక్ సాబెర్), ఒలివెర్ బియర్మన్ (మనీగ్రామ్ హాస్), జాక్ దూహాన్ (అల్పైన్ టీమ్) మధ్యలోనే వైదొలిగారు. లాసన్ 36వ ల్యాప్‌లో, బొర్టొలెటో 30వ ల్యాప్‌లో, బియర్మన్ 27వ ల్యాప్‌లో, దూహాన్ తొలి ల్యాప్‌లో తప్పుకున్నారు.

1997 తర్వాత తొలిసారి...

నాలుగో స్థానం నుంచి రేసును మొదలుపెట్టిన పియాస్ట్రి ఆరంభంలో వెనుకబడ్డాడు. అయితే 14వ ల్యాప్‌లో వెర్‌స్టాపెన్‌ను వెనక్కి నెట్టి ఆధిక్యంలోకి వచ్చాడు. ఆ తర్వాత ఈ ఆధిక్యాన్ని చివరిదాకా కాపాడుకొని చాంపియన్‌గా నిలిచాడు. తద్వారా 1997 తర్వాత ఫార్ములావన్‌లో వరుసగా మూడు రేసుల్లో నెగ్గిన మెక్‌లారెన్ డ్రైవర్‌గా పియాస్ట్రి గుర్తింపు పొందాడు. చివరిసారి మెక్‌లారెన్ తరఫున మికా హకినెన్ ఈ ఘనత సాధించాడు.

1997 సీజన్ చివరి రేసులో నెగ్గిన హకినెన్ 1998 సీజన్‌లోని తొలి రెండు రేసుల్లోనూ విజేతగా నిలిచాడు. ఇక 24 రేసుల తాజా సీజన్‌లో ఆరు రేసులు ముగిశాక ఆస్కార్ పియాస్ట్రి 131 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు.

ఇక 115 పాయింట్లతో నోరిస్ రెండో స్థానంలో, 99 పాయింట్లతో వెర్‌స్టాపెన్ మూడో స్థానంలో నిలిచారు. కన్‌స్ట్రక్టర్స్ చాంపియన్‌షిప్‌లో మెక్‌లారెన్ 246 పాయింట్లతో టాప్ ర్యాంక్‌లో కొనసాగుతోంది. సీజన్‌లోని తదుపరి రేసు ఎమిలియా రొమాగ్నా గ్రాండ్‌ప్రి (ఇటలీ) ఈనెల 18న జరుగుతుంది.

# షమీకి బెదిరింపులు.. కోటి రూపాయల డిమాండ్‌తో మెయిల్



స్పోర్ట్స్ న్యూస్ ,06 మే (క్రాంతి న్యూస్ ): భారత సీనియర్ స్పీడ్‌స్టర్ మహమ్మద్ షమీకి బెదిరింపులు ఎదురయ్యాయి. ఇప్పటికే టీమ్‌ఇండియా చీఫ్ కోచ్ గౌతం గంభీర్‌కు ఇదే తరహాలో బెదిరింపులు రాగా, తాజాగా షమీకి రాజ్‌పుత్ సింధార్ అనే వ్యక్తి మెయిల్ ద్వారా హెచ్చరికలు పంపాడు. కోటి రూపాయలు ఇవ్వకపోతే చంపేస్తామంటూ బెదిరింపులకు దిగాడు. వెంటనే అప్రమత్తమైన షమీ సోదరుడు మహమ్మద్ హసీబ్.. అమ్రోహా ఎస్పీకి సోమవారం ఫిర్యాదు చేశాడు. దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు విజ్ఞప్తి చేశాడు.

ఈ నెల 4వ తేదీన వచ్చిన మెయిల్‌పై అమ్రోహా పోలీసులు సైబర్ సెల్‌లో కేసు నమోదు చేసి, విచారణ మొదలుపెట్టారు. ప్రాథమిక దర్యాప్తులో కర్ణాటకకు చెందిన ప్రభాకర్ అని తెలిసింది. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే తాజా ఐపీఎల్ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆడుతున్న షమీ అంతగా ఆకట్టుకోలేకపోయాడు.

# మాడ్రిడ్ చాంప్ రూడ్



స్పోర్ట్స్ న్యూస్ ,06 మే (క్రాంతి న్యూస్ ):మాడ్రిడ్ ఓపెన్‌లో నార్వే సంచలనం కాస్పర్ రూడ్ చాంపియన్‌గా నిలిచాడు. ఆదివారం అర్ధరాత్రి జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో రూడ్ 7-5, 3-6, 6-4తో జాక్ డ్రేపర్‌పై అద్భుత విజయం సాధించాడు. తద్వారా మాస్టర్స్ 1000 టైటిల్ గెలిచిన తొలి నార్వే ప్లేయర్‌గా రూడ్ అరుదైన రికార్డు సొంతం చేసుకున్నాడు.

తొలి సెట్‌ను 7-5తో కైవసం చేసుకున్న రూడ్‌కు రెండో సెట్‌లో ప్రత్యర్థి నుంచి చుక్కెదురైంది. అయితే నిర్ణయాత్మక మూడో సెట్‌లో పుంజుకున్న రూడ్ అద్భుతమైన ఫోర్‌హ్యాండ్, బ్యాక్‌హ్యాండ్ షాట్లతో మ్యాచ్‌ను తన వశం చేసుకున్నాడు.

# సీసీఐ బిలియర్డ్స్ విజేత పంకజ్



స్పోర్ట్స్ న్యూస్ ,06 మే (క్రాంతి న్యూస్ ):భారత దిగ్గజ క్యూయిస్టు పంకజ్ అద్వానీ ఖాతాలో మరో టైటిల్ చేరింది. సీసీఐ బిలియర్డ్స్ క్లాసిక్ టోర్నీలో పంకజ్ వరుసగా మూడోసారి విజేతగా నిలిచాడు. సోమవారం జరిగిన ఫైనల్లో పంకజ్ 5-2తో ధ్రువ్ సిత్వాలపై అద్భుత విజయం సాధించాడు.

తుది పోరులో ఆదిలో తడబడ్డ అద్వానీ.. ఆ తర్వాత పుంజుకుని పోటీలోకి వచ్చాడు. స్కోరు 2-2తో సమమైన సమయంలో వరుసగా మూడు ఫ్రేమ్‌లు గెలిచిన ఈ స్టార్ క్యూయిస్టు టైటిల్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు

# టెస్టులకు కొత్త వైస్‌కెప్టెన్?



స్పోర్ట్స్ న్యూస్ ,06 మే (క్రాంతి న్యూస్ ): భారత టెస్టు జట్టుకు కొత్త కెప్టెన్ రానున్నట్లు సమాచారం.

ఆస్ట్రేలియా పర్యటనకు వైస్ కెప్టెన్‌గా ఎంపికవడమే కాక.. రోహిత్ శర్మ గైర్హాజరీలో రెండు టెస్టులకు నాయకత్వం కూడా వహించిన జస్‌ప్రీత్ బుమ్రా ఆ బాధ్యతల్లో కొనసాగకపోవచ్చని తెలుస్తోంది. కొన్నేళ్లుగా బుమ్రా గాయాలతో సతమతం అవుతున్నాడు. గతంలో ఏడాదికి పైగా ఆటకు దూరమైన అతను.. ఆస్ట్రేలియా పర్యటన అనంతరం దాదాపు నాలుగు నెలలు అందుబాటులో లేకుండా పోయాడు. ఈ ఐపీఎల్ మధ్యలో ముంబయి జట్టులోకి వచ్చిన బుమ్రా.. ప్రస్తుతం ఫిట్‌గానే కనిపిస్తున్నాడు. ఇంగ్లాండ్ పర్యటనలో అతను కీలకం కానున్నాడు. అయితే బుమ్రా తరచుగా గాయాల పాలవుతున్న నేపథ్యంలో అతడిపై పని ఒత్తిడి తగ్గించడం కోసం మ్యాచ్‌ల మధ్య విరామం ఇవ్వడంతో పాటు నాయకత్వ బృందం నుంచి దూరంగా ఉంచాలని బీసీసీఐ భావిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఇంగ్లాండ్‌తో సిరీస్‌కు కొత్త వైస్ కెప్టెన్‌ను ఎంపిక చేయొచ్చని తెలుస్తోంది. ఇందుకోసం శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్ పేర్లను పరిగణనలోకి తీసుకునే అవకాశాలున్నాయి. ఈ పర్యటనలో రోహిత్ శర్మే జట్టును నడిపించనుండగా.. అతడి కెరీర్ చరమాంకంలో ఉన్న నేపథ్యంలో ఇప్పుడు ఎంపికయ్యే వైస్‌కెప్టెన్‌ను భవిష్యత్ సారథిగానూ భావించవచ్చు.

ఇంగ్లాండ్ పర్యటనకు సన్నాహాలు షురూ: భారత ఆటగాళ్లంతా ఐపీఎల్‌లో మునిగి ఉండగా.. టీమ్‌ఇండియా తర్వాత పర్యటనకు బీసీసీఐ సన్నాహాలు మొదలుపెట్టింది. వచ్చే నెల 20 నుంచి ఇంగ్లాండ్‌లో అయిదు టెస్టులు ఆడనుంది భారత్. దానికంటే ముందు ఇండియా-ఎ జట్టు.. ఇంగ్లాండ్ లయన్స్‌తో మూడు ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో తలపడుతుంది. రెంటికీ కలిపి దాదాపు 35 మందితో ఒక తుది జాబితా సిద్ధం చేసిన భారత బోర్డు.. ఆటగాళ్ల పాస్‌పోర్టులు తీసుకుని వారి వారి షెడ్యూళ్లను బట్టి ప్రయాణ ఏర్పాట్లను మొదలుపెట్టినట్లు సమాచారం. ఇండియా-ఎ తొలి మ్యాచ్ ఈ నెల 30న ఆరంభం కానుండగా.. 25న జట్టు ప్రయాణమవుతుంది. ఐపీఎల్ ఆడని ఆటగాళ్లతో పాటు.. ఈ టోర్నీలో లీగ్ దశ ముగిశాక ప్లేఆఫ్స్‌కు దూరమైన జట్ల నుంచి కొందరు క్రికెటర్లను ఎంపిక చేసి ఈ జట్టుతో పంపుతారు. టెస్టు జట్టులోని ఆటగాళ్లు జూన్ తొలి వారం నుంచి దశల వారీగా ఇంగ్లాండ్‌కు బయల్దేరుతారు. ఆస్ట్రేలియా పర్యటనలో మాదిరి అంతర్గత మ్యాచ్ కాకుండా ఇంగ్లాండ్ లయన్స్‌తో ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లో ఆడాలని టీమ్‌ఇండియా ఆటగాళ్లు భావిస్తున్నారు.

# సినిమా న్యూస్



## పోరాటంతో ప్రారంభం..



కథానాయకుడు నాని ప్రస్తుతం 'హిట్: ది థర్డ్ కేస్' చిత్రంతో థియేటర్లలో సందడి చేస్తున్నారు. త్వరలోనే 'ది ప్యారడైజ్' కోసం రంగంలోకి దిగనున్నారు. 'దసరా' విజయం తర్వాత శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించనున్న చిత్రమిది. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా కోసం నాని మే 18న సెట్లోకి అడుగు పెట్టనున్నట్లు సమాచారం. దీనికోసం ప్రస్తుతం హైదరాబాద్‌లోనే 1980ల వాతావరణాన్ని తలపించే ఓ భారీ సెట్‌ను సిద్ధం చేసినట్లు తెలిసింది. అందులోనే ఓ భారీ పోరాట ఘట్టంతో నానిపై చిత్రీకరణ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. గుర్తింపు కోసం పోరాడే ఓ జాతి కథతో రా రస్టిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ సినిమా ముస్తాబు కానుంది. నాని ఇందులో మునుపెన్నడూ చూడని విధంగా విభిన్నమైన గెటప్‌తో.. శక్తిమంతమైన పాత్రలో కనువిందు చేయనున్నారు.

## నా అహం కంటే మీపై ప్రేమే ఎక్కువ.. క్షమాపణలు చెప్పిన సోనూనిగమ్



కొన్ని రోజులుగా సింగర్ సోనూనిగమ్ పేరు వార్తల్లో నిలుస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆయన కర్ణాటక ప్రేక్షకులకు క్షమాపణలు చెప్పారు. బెంగళూరులో జరిగిన కాన్సర్ట్‌లో ఆయన చేసిన కామెంట్స్‌పై 'కర్ణాటక రక్షణ వేదిక' బెంగళూరు సిటీ యూనిట్ అధ్యక్షుడు ధర్మరాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైన విషయం తెలిసిందే. తాజాగా ఈ మొత్తం వ్యవహారంపై సోనూనిగమ్ క్షమాపణలు చెప్పారు.

మొదట తన కామెంట్స్‌పై పూర్తి వివరణ ఇచ్చిన ఆయన.. తాజాగా మరో పోస్ట్‌లో కన్నడ ప్రేక్షకులకు క్షమాపణలు చెప్పారు. "సారీ కర్ణాటక.. నాకున్న అహం కంటే మీపై ఉన్న ప్రేమే ఎక్కువ" అని పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఆ పోస్ట్ వైరల్‌గా మారింది. ఇక ఈ వ్యవహారంపై వారంలోగా ఇన్వెస్టిగేషన్‌కు హాజరుకావాలంటూ బెంగళూరు పోలీసులు గాయకుడికి నోటీసులు జారీ చేశారు. మరోవైపు, సోనూపై 'కర్ణాటక ఫిల్మ్‌ఛాంబర్ ఆఫ్ కామర్స్' బ్యాన్ విధించినట్టు సమాచారం.

ఏప్రిల్ 26న సోనూనిగమ్ బెంగళూరులో ఓ కాన్సర్ట్ నిర్వహించారు. ఆ వేదికపై ఆయన పాటలు పాడుతున్న సమయంలో ఓ అభిమాని కన్నడలోనే పాడాలంటూ డిమాండ్ చేశాడు. దీంతో, సహనం కోల్పోయిన సోనూ పాడడం ఆపేసి కన్నడ ప్రేక్షకులను ఉద్దేశించి మాట్లాడారు. భాషపై తనకు కూడా అభిమానం ఉందన్నారు. కన్నడ భాషను తాను గౌరవిస్తానని చెప్పిన ఆయన.. ఆ అభిమాని తనను బెదిరించినట్లు మాట్లాడటం నొప్పించిందన్నారు. పహల్గాం విషాదాన్ని ప్రస్తావించారు. 'పహల్గాంలో ఏం జరిగిందో దానికి ఇదే కారణం. కచ్చితంగా ఇదే.. ఇప్పుడు మీరు ఏం చేశారో అలాంటి కారణంగా ఆ దాడి జరిగింది. డిమాండ్ చేసే ముందు కనీసం మీ ముందు ఎవరున్నారో చూడండి' అని ఘాటుగా స్పందించారు.

## వెట్రిమారన్ బ్యానర్‌లో సుహాస్.. విలన్‌గా మాత్రమే చేస్తున్నానంటూ క్లారిటీ..!

టాలీవుడ్ యంగ్ హీరో సుహాస్ మండాడి అనే ఒక తమిళ సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. తమిళ నటుడు సూరి కథానాయకుడిగా రాబోతున్న ఈ చిత్రంలో సుహాస్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ చిత్రం కోలీవుడ్ స్టార్ దర్శకుడు వెట్రిమారన్ నిర్మాణంలో రాబోతుంది. ఇటీవల మూవీ నుంచి సుహాస్ ఫస్ట్ లుక్‌ని విడుదల చేయగా.. ఇందులో సుహాస్ వైల్డ్ లుక్‌లో ఆకట్టుకుంటున్నారు. వెట్రిమారన్ శైలిలో తెరకెక్కుతున్న రా అండ్ రస్టిక్ స్పోర్ట్స్ డ్రామా ఇది. తమిళంలో సుహాస్‌కు ఇది మంచి ప్రారంభం కానుంది. అయితే ఈ సినిమాలో సూరి తమిళంలో మాత్రమే కథానాయకుడిగా నటిస్తున్నాడని.. తెలుగులో హీరోగా సుహాస్ నటిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా ఈ వార్తలపై సుహాస్ క్లారిటీ ఇచ్చాడు. మండాడి సినిమాలో తాను విలన్‌గా మాత్రమే నటిస్తున్నట్లు తెలిపాడు.




## రూ.160 కోట్ల క్లబ్‌లో మోహన్ లాల్ 'తుడరుమ్'..



మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ నటించిన తాజా చిత్రం 'తుడరుమ్' బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టిస్తోంది. విడుదలైన మొదటిరోజు నుంచే హౌజ్‌ఫుల్ కలెక్షన్లతో దూసుకుపోతున్న ఈ చిత్రం తాజాగా 11 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 160 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించింది. కేవలం ఇండియాలోనే రూ. 75 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. ముఖ్యంగా మలయాళ భాషలో విడుదలైన వెర్షన్‌కు ప్రేక్షకుల నుంచి విశేషమైన స్పందన లభిస్తోంది.

మార్చి 27న ఎంపురాన్ అంటూ వచ్చి బ్లాక్ బస్టర్ అందుకున్న మోహన్ లాల్ ఈ సినిమా తర్వాత నెల రోజులు కూడా గ్యాప్ తీసుకోకుండానే తుడరుమ్‌ని విడుదల చేశాడు. ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఫస్ట్ షో నుంచే పాజిటివ్ రావడంతో జనాలు థియేటర్లకి క్యూ కడుతున్నారు. దీంతో ఎల్2 ఎంపురాన్ తర్వాత తుడరుమ్ చిత్రం మోహన్‌లాల్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచిందని ప్రేక్షకులు చెబుతున్నారు.

## మెట్ గాలాలో మెరిసిన గేమ్ ఛేంజర్ బ్యూటీ.



ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో గేమ్ ఛేంజర్ హీరోయిన్ కియారా అద్వానీ మెరిసింది. న్యూయార్క్‌లోని మెట్రోపాలిటన్ మ్యూజియం ఆఫ్ ఆర్ట్స్‌లో జరిగిన మెట్‌గాలాలో బాలీవుడ్ సినీ తారలంత సందడి చేశారు. ఇందులో బాలీవుడ్ హీరోయిన్ కియారా అద్వానీ స్పెషల్ అట్రాక్షన్ నిలిచింది. తన బేబీ బంప్‌తో వేదికపై ఎంట్రీ ఇచ్చింది. దీనికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరలవుతున్నాయి. ప్రముఖ భారతీయ డిజైనర్ గౌరవ్ గుప్తా రూపొందించిన దుస్తులను కియారా ధరించి ఈవెంట్‌లో మెరిసింది.

కాగా..'సూపర్‌ఫైన్: టైలరింగ్ బ్లాక్ స్టైల్' అనే థీమ్‌తో మెట్ గాలా- 2025 ఈవెంట్ నిర్వహిస్తున్నారు. బేబీ బంప్‌తో మెట్ గాలా కార్పెట్‌పై ఎంట్రీ ఇచ్చిన మొదటి భారతీయ నటిగా నిలిచింది. ఈ సందర్భంగా నా జీవితంలో ఒక నటిగా, కాబోయే తల్లిగా మెట్ గాలా అరంగేట్రం చేయడం చాలా ప్రత్యేకమైన అనుభూతిని కలిగిస్తోందని కియారా పేర్కొంది. నా స్టైలిస్ట్ లుక్‌ను డిజైన్ చేయడానికి గౌరవ్ సృష్టించిన డ్రెస్ కోడ్ చాలా అందంగా ఉందని తెలిపింది.

సినిమాల విషయానికొస్తే కియారా అద్వానీ చివరిసారిగా రామ్ చరణ్ సరసన కనిపించింది. శంకర్ డైరెక్షన్‌లో వచ్చిన గేమ్ ఛేంజర్ చిత్రంలో నటించింది. అయితే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద వసూళ్లు రాబట్టడంలో సక్సెస్ కాలేకపోయింది. కాగా.. బాలీవుడ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రాను పెళ్లాడిన ఈ ముద్దుగుమ్మ కొత్త ఏడాదిలోనే అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పింది. త్వరలోనే కియారా దంపతులు తల్లిదండ్రులు కాబోతున్నారు.



ప్రముఖ బాలీవుడ్ నటి తాప్సీ పన్ను కెరీర్ ఎత్తుపల్లాలతో సాగుతోంది. కమర్షియల్ చట్రంలో ఇరుక్కుపోకుండా, డిఫరెంట్ క్యారెక్టర్స్ కు తాప్సీ ప్రాధాన్యం ఇస్తుండటం వల్ల ఆమె ఖాతాలో విజయాలకంటే పరాజయాలే ఎక్కువగా పడుతున్నాయి. అయితే సక్సెస్, ఫెయిల్యూర్ కు పట్టించుకోకుండా తనకు నచ్చిన పాత్ర చేసుకుంటూ తాప్సీ ముందుకు సాగుతోంది. ముక్కుసూటి తనం వల్ల కూడా తాప్సీకి విరోధులు ఎక్కువగానే ఉంటారు. అయినా... మనసులో ఏది ఉంటే పైకి అదే మాట్లాడటం ఆమె అలవాటుగా చేసేసుకుంది కెరీర్ విషయానికి వస్తే... హీరోయిన్ తాప్సీ - రైటర్ కనికా థిల్లాన్ మధ్య విడదీయరాని అనుబంధం ఉంది.

## మరోసారి కనికాతో తాప్సీ

రచయిత్రిగా బాలీవుడ్ లో మంచి గుర్తింపు తెచ్చుకున్న కనికా... వీరిద్దరి కాంబోలో 'మన్మార్జియాన్' , 'హసీన్ దిల్ రుబా', 'రష్మీ రాకెట్', 'డంకీ' చిత్రాలు వచ్చాయి. అలానే 'హసీన్ దిల్ రుబా'కు సీక్వెల్ కూ కనికా వర్క్ చేసింది. ఇందులో మొదటి చక్కని ఆదరణ పొందినా... 'ఫిల్ హసీన్ దిల్ రుబా' పరాజయం పాలైంది. మొదటి సినిమాలో ఉన్న సస్పెన్స్ అండ్ థ్రిల్లింగ్ అంశాలు రెండో దానిలో కొరవడ్డాయని, నటీనటులు కూడా తమ నటనతో ఏమంత మెప్పించలేదని విమర్శలు వచ్చాయి. చిత్రం ఏమంటే... ఈ రెండో భాగం పరాజయం పాలైనా... ఇప్పుడు 'హసీన్ దిల్ రుబా' థర్డ్ పార్ట్ కోసం తాప్సీ, కనీక మరోసారి జోడీ కడుతున్నారు .మొదటి రెండు పార్ట్స్ కంటే ఇది మరింత ఇంపాక్ట్ తో ఉంటుందని చెబుతోంది.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com